## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:09 | ఆదివారం ఆగస్ట్ 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# భాజపా, బీఆర్ఎస్

## ఒకే నాణేనికి బొమ్మా బొరుసు: సీఎం రేవంత్

### రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక

- కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు: సీఎం
- 37 నెలల్లో 70 లక్షల మంది రైతులకు రూ.36 వేల కోట్ల రైతుబంధు
- 32 నెలల్లో వడ్ల కొనుగోలుకు రూ.90 వేల కోట్లు చెల్లింపు
- రైతులకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.35 వేల కోట్లు
- మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు పంపిణీ
- నిరుద్యోగులు ప్రలోభాలకు గురికావొద్దు: రేవంత్
- ఆరు నెలలకు ఒకసారి ఉద్యోగ నోటిఫికేషన్లు: సీఎం
- విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం



సంగారెడ్డి: భాజపా, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. “రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.. ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం.
మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. భాజపా, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా.. ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన మీకు వచ్చిందా? మీరిచ్చిన దొడ్డు బియ్యం ఏనాడైనా పేదలు వండుకొని తిన్నారా? మేం ఇచ్చిన సన్న బియ్యం బర్రెలకు, కోళ్లకు దాణాగా వాడారా? రేషన్‌లో సన్నబియ్యం ఇవ్వడంతోనే మార్కెట్‌లో బియ్యం రేట్లు తగ్గాయి. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అన్నారు.. ఏనాడైనా పోయిందా?” అని సీఎం ప్రశ్నించారు.

**కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు..**
“వరి వేస్తే... ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు కేసీఆర్ అన్నారు. ఆయన మాత్రం తన వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రూ.500 బోనస్ ఇచ్చి మరీ వడ్లు మేం కొంటున్నాం.

వివరాలు 2 లో..

# ఒక గంట సమయం ఇవ్వండి..

## నాకు ఆ ఫేవర్ చేయండి:

### యువతను కోరిన మోదీ



- యువతకు మోదీ పిలుపు.. జనగణనలో చురుగ్గా పాల్గొనండి
- “ఒక గంట, రెండు గంటల సమయం దేశానికి కేటాయించండి”
- కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్
- జనగణన వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు
- ‘దిమాగీ నక్సల్స్’ను గుర్తించి ఏకాకిని చేయాలని పిలుపు
- తయారీ, వ్యవసాయం, టెక్నాలజీ సహా ‘సప్తధార’ రోడ్‌మ్యాప్
- పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్‌కు సహకరించాలి
- స్వాతంత్ర్య వేడుకలకు ఖర్గే, రాహుల్ గాంధీ గైర్హాజరు

ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ (ఌ×) నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.
“నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..?

పేజి 2లో ▶



### మహిళా సాధికారతకు


# ‘స్త్రీ శక్తి’ బాట

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- స్త్రీ శక్తి పథకానికి ఏడాది పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా 87 కోట్ల ఉచిత ప్రయాణాలు
- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం
- క్యాంప్ కార్యాలయంలో తేనీటి విందు, ముఖాముఖి
- మహిళల్లో పెరిగిన ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం

2లో

## ఆకట్టుకుంటున్న ప్రభుత్వ ప్రగతి శకటాలు



- విజయవాడ, గుంటూరులో శకటాల ప్రదర్శన
- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు
- ఈ నెల 17వ తేదీ వరకు సందర్శనకు అవకాశం
- వివరాలు వెల్లడించిన సమాచార శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్

2లో

# అర్హులందరికీ

## రేషన్ కార్డులిస్తాం: మంత్రి ఉత్తమ్



- అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం: ఉత్తమ్
- రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త రేషన్ కార్డులు
- ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం

సంగారెడ్డి: రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ఓ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

పేజి 2లో ▶

# రేవంత్‌వి అసత్యాలు..

## నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు: హరీశ్‌రావు

సిద్దిపేట: సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. సీఎం తన ప్రసంగంలో సంగారెడ్డి జిల్లాలోని సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనుల గురించి మాట్లాడలేదని విమర్శించారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంగారెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పాలన్నారు.



2లో

# క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు

## ప్రారంభించిన పవన్ కళ్యాణ్

- రాజమహేంద్రవరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు ప్రారంభం
- వర్చువల్‌గా ఆరు క్లస్టర్ల బ్యాంకుల ఆవిష్కరణ
- 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు లబ్ధి
- కళారూపాలపై క్యూఆర్ కోడ్ విధానం పరిశీలన
- కళాకారుల నుంచి బొమ్మలు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం



రాజమహేంద్రవరం, ఆగస్టు 15 : హస్తకళల పరిరక్షణే లక్ష్యంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ధవళేశ్వరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్లలో ఏర్పాటైన బ్యాంకులను వర్చువల్‌గా ప్రారంభించారు.

పేజి 2లో

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



- అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరణ
- అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న స్పీకర్
- విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన
- రాజధాని అమరావతి అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

2లో

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం




- సీజే లీసా గిల్
- హైకోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- అమరవీరుల ఆశయాల సాధనకు పిలుపు
- రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యం
- పేదలకు సత్వర న్యాయం అందించడమే ప్రథమ ప్రాధాన్యం
- లోక్ అదాలత్‌ల ద్వారా 13.95 లక్షల కేసులు పరిష్కారం

2లో

# సంపాదకీయం

## పర్యావరణ చట్టానికి తూట్లు

చట్టాలలో ప్రజాప్రయోజన చట్టాలకు ఒక విశిష్ట స్థానం ఉంది. వాటికి ఒక సామాజిక కోణం ఉంటుంది. అలాగే ఆ చట్టాన్ని ఉదారంగా నిర్వచించాల్సి వస్తుంది. అయితే ఆ ఉదారత ఆ చట్టం ఎవరి కోసం అయితే నిర్దేశించిందో వారికి అనుకూలంగా ఉండాలి కానీ, ఆ చట్టాన్నే నిర్వీర్యం చేసేటట్టు ఉండకూడదు. సుప్రీంకోర్టు జూలై 29న వనశక్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పు ఒక ప్రజాప్రయోజనార్థ చట్టాన్ని ఆ చట్టం ఉద్దేశాలకు, మౌలిక స్వభావానికి భిన్నంగా నిర్వచించింది. ఆ చట్టం పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986.

పర్యావరణ పరిరక్షణ చట్టం కింద 1994లో పర్యావరణ ప్రభావ అంచనా ఉత్తర్వును విడుదల చేశారు. అందులోని షెడ్యూల్‌లో 'ఏ ప్రాజెక్టు కొత్తగా మొదలుపెట్టాలన్నా, ఉన్న ప్రాజెక్టును విస్తరించాలన్నా పర్యావరణ అనుమతి లేకుండా చేయడం కుదరదు' అని ఉంది. 2006లో తెచ్చిన కొత్త ఉత్తర్వులోనూ చాలా స్పష్టంగా-- ఏ ప్రాజెక్టు మొదలుపెట్టాలన్నా ముందస్తు పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఉంది. అంటే 1994లో అంతర్లీనంగా ఉన్నది, 2006 నాటికి ప్రస్ఫుటంగా ఉంది. అయితే ఈ చట్టాన్ని ఉల్లంఘించేవారిలో బలమైన పెట్టుబడిదారులు ఉన్నారు. వారు ఎటువంటి పర్యావరణ అనుమతి లేకుండా తమ ప్రాజెక్టులను నిర్మించడమేగాక, కొందరైతే నిర్మాణం పూర్తిచేసి ఆ పరిశ్రమలను నడిపేస్తున్నారు కూడా.

అలా అనుమతి లేకుండా నిర్మాణాలు చేసిన వారికి ఊరటగా కేంద్ర పర్యావరణ శాఖ 1994 నుంచి సడలింపు ఇస్తూ వచ్చింది. ఆ సడలింపు ప్రకారం, 'నిర్మాణం మొదలుపెట్టేశాక, లేదా పూర్తి చేసేశాక కూడా పర్యావరణ అనుమతి తీసుకోవచ్చు!'

## భాజపా, బీఆర్ఎస్

### ఒకే నాణేనికి బొమ్మా బొరుసు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

నేను రైతుబంధును బంద్ చేయలేదు. 37 నెలల్లో 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులు వేశాం. రెండుసార్లు సీఎం అయిన కేసీఆర్ రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతు రుణమాఫీ చేశాం. అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. 32 నెలల్లో వడ్లు కొని రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రైతులకు ఉచిత కరెంటు కోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు చెల్లిస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు లక్షా 75వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ హయాంలో రైతు రాజు అయ్యాడు.

**మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు**

"మీ తమ్ముడు రేవంత్ రెడ్డిని ఆశీర్వదించడానికి మేం ఇచ్చిన పాలపిట్ట చీర కట్టుకొని మహిళలు వచ్చారు. ఈసారి మహిళలకు సారె కింద చిలకపచ్చ చీరలు పంపిణీ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాం. ఉచిత బస్సు పథకానికి రూ.11 వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చాం. మా అక్కలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుంటే ఆ ఛార్జీలు నేను కడుతున్నా"

**ఎవరి ప్రలోభాలకు గురికావొద్దు.. నిరుద్యోగులకు సీఎం సూచన**

"గుడి, బడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు మాత్రం ఉండదు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే మహిళల రాజ్యం. మహిళలకు ఐదేళ్లు మంత్రి పదవి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు వారి గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబం, బంధువులకు ఉద్యోగాలు ఇచ్చారు.. కానీ, మన పిల్లలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్లు వస్తాయి. నిరుద్యోగులు చదువుకోవాలి. ఎవరి ప్రలోభాలకూ గురికావొద్దు. మీకు ఉద్యోగాలిచ్చే బాధ్యత మాది.. ఆదుకొనే బాధ్యత మాది. దుర్మార్గులు మీ వద్దకు వస్తారు.. మాయమాటలు చెప్తారు.. నమ్మకండి. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం. సంక్షోభంలో ఉన్నా సంక్షేమం వైపు కొనసాగిస్తున్నాం. 12 ఏళ్ల భాజపా పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల మా పాలన పోల్చి చూడండి" అని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ

### రేషన్ కార్డులిస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

"ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం" అని ఉత్తమ్ తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవం: మహేశ్‌కుమార్ గౌడ్

స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

## రేవంత్‌వి అసత్యాలు..

### నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఒక్క కి.మీ రోడ్డైనా వేశారా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

"బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో అసెంబ్లీలో చెప్పారు. ఇవాళ బీఆర్ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని అవాస్తవాలు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16వేల ఉద్యోగాలు ఇచ్చిందని అసెంబ్లీలో చెప్పారు. సంగారెడ్డి సభలో 70వేల ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసగించారు. అసత్యాలు చెబుతున్న ముఖ్యమంత్రికి నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు. రెండేళ్ల నుంచి బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎప్పుడు ఇస్తారు?" అని నిలదీశారు.

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 15 :**



ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నవభారత నిర్మాణంలో ప్రతి పౌరుడూ బాధ్యతగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

**పారదర్శక న్యాయం**

సామాన్యులకు తక్కువ ఖర్చుతో వేగవంతమైన న్యాయం అందించడమే తమ లక్ష్యమని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన 4 లోక్ అదాలత్‌ల ద్వారా 13,95,017 కేసులను సామరస్యంగా పరిష్కరించామని వివరించారు. రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**హాజరైన ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, చల్లా ధనుంజయ్, ద్వారకానాథ్ రెడ్డి, ప్రభునాథ్ వాసిరెడ్డి, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 15 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయుల అపార త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**చట్టసభల పనితీరుపై అవగాహన**

ప్రజాస్వామ్యంలో ప్రజలకు, విద్యార్థులకు చట్టసభల పనితీరుపై పూర్తి అవగాహన ఉండాలని స్పీకర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం క్వార్టర్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరలోనే కేటాయింపులు పూర్తి చేస్తామని చెప్పారు.

**హాజరైన ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న ప్రభుత్వ ప్రగతి శకటాలు

మొదటిపేజీ తరువాయి




**విజయవాడ, ఆగస్టు 15 :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన అలంకృత శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని సమాచార పౌర సంబంధాల శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. రాజధాని అమరావతి నేలపాడు పరేడ్ మైదానంలో వేడుకల అనంతరం విజయవాడ, గుంటూరుతో పాటు సీఆర్‌డీఏ పరిధిలో ప్రజల సందర్శనార్థం ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

**ప్రధాన కేంద్రాల్లో ప్రదర్శన**

విజయవాడ ఎంజీ రోడ్డులోని అంబేద్కర్ స్మృతివనం వద్ద 14 శాఖల శకటాలు, కనకదుర్గ గుడి రథం సెంటర్ వద్ద రెండు శకటాలు, గుంటూరు నగరంలో మూడు శకటాలు, సీఆర్‌డీఏ గ్రామాల్లో పలు శాఖల శకటాలను ఉంచారు.

**17 వరకు అందుబాటులో**

రాష్ట్ర ప్రగతిని వివరించే ఈ శకటాల ప్రదర్శన శనివారం నుంచి ఈ నెల 17వ తేదీ సోమవారం వరకు ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

## ఒక గంట సమయం ఇవ్వండి..

మొదటిపేజీ తరువాయి

అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం" అని మోదీ పేర్కొన్నారు.

**ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ**

అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. "సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి" అని సూచించారు.

తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు (×అనవజూవఅనవఅషవ ఖుఎ).

**మహిళా బిల్లు ప్రస్తావన..**

మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు.

**హాజరు కానీ ఖర్గే, రాహుల్ గాంధీ..**

స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

## స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం



**రైతులకు ప్రోత్సాహం**

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. ఉద్యానవన పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నామని, రూ.లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తున్నామని చెప్పారు. ఆక్వా సాగును ప్రోత్సహించేందుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని తెలిపారు.

**సాగునీటి ప్రాజెక్టుల వేగం**

రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు 89 శాతం పూర్తయ్యాయని, వచ్చే పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వివరించారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను వేగవంతం చేశామని చెప్పారు.

**మౌలిక వసతుల విస్తరణ**

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, రూ.64 వేల కోట్ల రైల్వే, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమరావతిని కాలుష్య రహిత, గ్రీన్ సిటీగా నిర్మిస్తున్నామని, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

**పాలనా సంస్కరణలు**

పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మార్కాపురం, పోలవరం నూతన జిల్లాలను ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేకూర్చామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రూ.30,849 కోట్ల బకాయిలు విడుదల చేశామని చెప్పారు. మహిళా సాధికారతకు స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.

**రక్షణ, పురస్కారాలు**

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా ఆకట్టుకున్న శాఖల శకటాల ప్రదర్శనను తిలకించి, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఆయన మెడల్స్ అందజేశారు.

## మహిళా సాధికారతకు 'స్త్రీ శక్తి' బాట

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 15 :**

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం రెట్టింపయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా రాజధాని అమరావతిలో మహిళలతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో వారికి తేనీటి విందు ఏర్పాటు చేసి వారి ఆదాయం, ఉపాధి, కుటుంబ పరిస్థితులపై ఆత్మీయంగా మాట్లాడారు.

**ఉచిత ప్రయాణాలతో ఆదా**

ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని, రోజుకు సగటున 24 లక్షల ప్రయాణాలు నమోదవుతున్నాయని సీఎం తెలిపారు. బస్సు చార్జీల రూపంలో మిగులుతున్న డబ్బును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, వ్యాపార పెట్టుబడులకు వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు.

**మహిళా వ్యాపారులకు అండ**

ఉచిత బస్సు ప్రయాణం వల్ల మత్స్యకార, చేనేత, చిన్న తరహా వ్యాపారాలు చేసే మహిళలకు నెలకు వేల రూపాయలు ఆదా అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. పొదుపు చేసుకున్న మొత్తాన్ని పెట్టుబడిగా మలుచుకుని తాము సంపాదిస్తూ మరికొందరికి ఉపాధి చూపిస్తున్నామని సీఎంతో పంచుకున్నారు.

**విద్యార్థినులకు వరం**

ఈ పథకం చదువుకునే విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతోందని, కుటుంబ ఖర్చులు తగ్గాయని పలువురు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు.

**లక్ష్యాల సాధన దిశగా**

రాబోయే పదేళ్లలో వ్యాపారాలు, ఏఐ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలన్న మహిళల ఆకాంక్షలను సీఎం అభినందించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ 'అను నేను' సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు

### ప్రారంభించిన పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి

**ముడిసరుకు సమస్యకు పరిష్కారం**



ఈ బ్యాంకుల ద్వారా రాష్ట్రంలోని 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు కలప కొరత తీరనుంది. కొండపల్లి, ఏటికొప్పాక, బొబ్బిలి వీణల తయారీదారుల కోసం కలపను అందుబాటులో ఉంచామని, వచ్చే ఐదేళ్లకు సరిపడా నిల్వలు సమకూరుస్తామని అధికారులు తెలిపారు.

**క్యూఆర్ కోడ్ పరిశీలన**

కలప దుంగలు, కళాకృతులపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను పవన్ కళ్యాణ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. కళాకారులతో మాట్లాడి తయారీ విధానం, సమస్యలను అడిగి తెలుసుకుని పలు కళాకృతులను కొనుగోలు చేశారు.

**హాజరైన ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోము వీర్రాజు, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఉన్నతాధికారులు కాంతిలాల్ దండే, పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సిఐ కార్యాలయంలో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి

**•స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: సీఐ పులి రమేష్**

**ఎల్కతుర్తి, ఆగస్టు 15 (జనసముద్రం)**



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.అనంతరం పోలీస్ సిబ్బంది, సీఐ కార్యాలయ సిబ్బంది, పత్రికా విలేకరులు, సీనియర్ జర్నలిస్టులు, ఎల్కతుర్తి ప్రెస్‌క్లబ్ ప్రతినిధులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్సై నర్సింహారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ ప్రగతిని మరింత వేగవంతం చేసేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవించాలని సూచించారు.ముఖ్యంగా యువత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఐ పులి రమేష్ సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పోలీసులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ సిబ్బంది, పత్రికా విలేకరులు మూడు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా ఎల్కతుర్తి ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు సీఐ పులి రమేష్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా ఘనంగా నిర్వహించబడ్డాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తిన సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్

**•విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యం: కరస్పాండెంట్**

**ఎల్కతుర్తి, ఆగస్టు 15 (జనసముద్రం)**

**హనుమకొండ జిల్లా**





ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణను జాతీయ జెండాలు, దేశభక్తి సందేశాలతో అలంకరించి వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, దేశభక్తి నృత్యాలు, ఆటపాటలు, వివిధ కళారూపాల ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ హోరెత్తింది. చిన్నారుల నుంచి ఉన్నత తరగతుల విద్యార్థుల వరకు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థుల ప్రదర్శనలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేశం కోసం పోరాడిన మహనీయుల జీవితాలు, వారి త్యాగాలు, దేశ ఐక్యత, జాతీయ సమగ్రత వంటి అంశాలను విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చాటి చెప్పారు. కార్యక్రమం ఆసాంతం విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో దేశభక్తితో పాటు క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజం, దేశం పట్ల బాధ్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్ననాటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని పేర్కొన్నారు.విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, నైతిక విలువలను విద్యార్థులకు పరిచయం చేయడంలో పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని కార్తీక్ రావు తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం విద్యార్థుల్లో జాతీయ భావనను పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సమాజానికి సేవ చేసే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని, వారి ప్రతిభకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు ప్రతి రంగంలోనూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థుల కార్యక్రమాలు క్రమబద్ధంగా కొనసాగాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సూచనలు, సహకారం అందించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాలలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపాయి.

# క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**•సంస్కృతి విద్యా సంస్థల చైర్మన్ మంగళారపులక్ష్మణ్**

**జనసముద్రం కోహెడ ఆగస్టు 15 :(కోహెడ ప్రసాదరావు)**




క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అవసరమని సంస్కృతి విద్యాసంస్థల చైర్మన్ మంగళరపు లక్ష్మణ్ తెలిపారు.

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాదులోని సంస్కృతి విద్యాసంస్థలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు తమ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసము కొనసాగుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం గావించడంలో తమ సంస్థ ముందంజ లో ఉందని అన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావడం ధ్యేయంగా విద్యాభ్యాసంతో పాటుగా క్రీడలు, వ్యాసరచన పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గత నెల రోజుల క్రితం పాఠశాలలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల విధానాన్ని తెలియచేయడంలో లక్ష్యంగా ప్రతి తరగతిలో తరగతి పెద్దగా ఒకరిని నియమించేందుకు విద్యార్థులు బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నుకునే విధానాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. ఇందులో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను తరగతి పెద్దగా ప్రకటించి బాధ్యతలను స్వాతంత్ర దినోత్సవము నుండి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. సదరు విద్యార్థులు పాఠశాలలో మిగిలిన విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచడంతోపాటుగా ఉపాధ్యాయులతోనూ, మేనేజ్మెంట్ తోనూ వారధిగా పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యాభ్యాసము గావించి, ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**--రెపరెపలాడిన మువ్వన్నెల జెండా లు**

**--విద్యార్థుల ర్యాలీలు**

**--మారుమ్రోగిన మహనీయుల నామస్మరణ**

**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 15: ( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు పురవీధుల గుండా బ్యాండ్ మేళం చప్పులతో ఊరేగింపు నిర్వహించారు. విద్యార్థులు మహనీయులను కీర్తిస్తూ, పురవీధులలో నినాదాలు చేయడంతో మహనీయుల నామస్మరణతో వీధులు మారుమ్రో గాయి. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో ఈ ఏడు చాలామంది తమ ఇండ్లపై త్రిపర్ణ పతాకాన్ని ఎగరవేయడం గమనార్హం. అలాగే మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సాముల నవీన్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గడ్డం కిష్టయ్య. వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎస్ఐ అభిలాష్ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకుంట్ల రవీందర్ రెడ్డి, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బందెల సుజాత జెండా ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామ సర్పంచ్ లు పతాకావిష్కరణ గావించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్, బిజెపి మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జాలిగాం రమేష్, బిఆర్ఎస్ కార్యాలయంలో పెరుగు నరేందర్ రెడ్డి, పూసల సంఘం కార్యాలయంలో ఖమ్మం వెంకటేశం, లయన్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం ముందు జెండాను క్లబ్ అధ్యక్షులు కందార ప్రసాద్ ఆవిష్కరించారు. అలాగే వివిధ సంఘాల కార్యాలయాల ముందు ఆయా సంఘాల అధ్యక్షులు పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో పతాక వందనాన్ని గావించారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 15**



హైదరాబాద్: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ -- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొండోజు అశోక్ చారి దేశ ప్రజలకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు కుల, మత, ప్రాంత, భాష అనే ఎలాంటి భేదాలు లేకుండా ఎంతోమంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రజాస్వామ్య భారతదేశంలో జీవిస్తున్నామని అన్నారు.

స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం, న్యాయం లభించే సమాజాన్ని నిర్మించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని కొండోజు అశోక్ చారి అన్నారు.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవంతో జీవించే హక్కును కల్పించిందని, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ వివక్షలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి పౌరుడి హక్కులను గౌరవిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, మానవ హక్కులను పరిరక్షించే భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులందరికీ హృదయపూర్వక ఘన నివాళులు అర్పిస్తూ, భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

-- కొండోజు అశోక్ చారి
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు
హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్

# - ఆర్టీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15 భద్రాచలం:**

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2026 ఆగస్టు 15వ తేదీ శనివారం ఆర్టీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

కార్యక్రమానికి డాక్టర్ వేముల కామేశ్వరరావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను వివరించారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించడం ఎంత గొప్ప విషయమో, సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అంతే ముఖ్యమని డాక్టర్ వేముల కామేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుత తరానికి స్వాతంత్ర్య పోరాట చరిత్రను, రాజ్యాంగ విలువలను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. యువత విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ప్రజాసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ× పార్క్, ఎంవీఐ× రాజశేఖర్ రెడ్డి, ఆర్టీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

# మహనీయుల త్యాగాలను స్మరించాల్సిన బాధ్యత అందరిదీ



**జనసముద్రం న్యూస్, కోహెడ, ఆగస్టు 15 (కోహెడ ప్రసాద్ రావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జెండాను ఆవిష్కరించి పతాక వందనం గావించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఎల్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్, బిజెపి నాయకులు నక్క శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తితో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి,

**•రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15, 2026:**





భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్ధిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దేశభక్తి స్ఫూర్తితో చెన్నయ్య సైనిక్ =మీా కోచింగ్ సెంటర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 15**





కల్వకుర్తి: దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, క్రమశిక్షణకు ప్రతీకగా చెన్నయ్య సైనిక్ =మీా కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, పెద్దమనుషులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఆద్యంతం దేశభక్తి భావంతో కొనసాగింది.

ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. త్రివర్ణ పతాకాలతో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు, దేశభక్తి నినాదాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశం పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షహనవాజ్ ఖాన్ గారు (వైస్ చైర్మన్), శ్రీ రాములు గారు (ఫస్ట్ వార్డు కౌన్సిలర్), గుండాల శేఖర్ గారు హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపారు. వారు విద్యార్థులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు. విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉంటే భారతదేశాన్ని మరింత గొప్ప స్థాయికి తీసుకెళ్లగలరు" అని అన్నారు. ముఖ్యంగా సైనిక్ స్కూల్, =మీా వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చేరాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కష్టపడి చదివి, దేశ సేవకు తమ జీవితాలను అంకితం చేయాలని ఆకాంక్షించారు.

చెన్నయ్య సైనిక్ =మీా కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు కేవలం విద్యాబోధన మాత్రమే కాకుండా, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరసత్వం వంటి విలువలను పెంపొందించే విధంగా శిక్షణ అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన షహనవాజ్ ఖాన్ గారు, శ్రీ రాములు గారు, గుండాల శేఖర్ గారు మరియు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ చెన్నయ్య సైనిక్ =మీా కోచింగ్ సెంటర్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

"స్వాతంత్ర్యం మనకు లభించిన వరం... దేశాన్ని అభివృద్ధి చేయడం మనందరి బాధ్యత.
విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగి, దేశ సేవకు వారిని సిద్ధం చేయడమే మా లక్ష్యం."
జై హింద్! జై భారత్!
చెన్నయ్య సైనిక్ =మీా కోచింగ్ సెంటర్
విద్యానగర్, కల్వకుర్తి

# సాయిరెడ్డిగూడలో హెడ్‌మాస్టర్ నాగరత్నంకు ఘన సన్మానం

**కందుకూరు న్యూస్ (ఆగస్టు 15) జనసముద్రం**





సాయిరెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాల లో వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అందున తన కృషి, పట్టుదలతో అన్ని వసతులు కలిగిన ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేసినందుకు సాయిరెడ్డిగూడ పాఠశాల హెడ్‌మాస్టర్ నాగరత్నంను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా సన్మానించారు.

పాఠశాల అభివృద్ధిలో ఆయన చేసిన కృషిని గుర్తించిన లండన్‌కు చెందిన ప్రతినిధులు పాఠశాలను సందర్శించడం విశేషంగా నిలిచింది. అలాగే పాఠశాల డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస్, ఐఏఎస్ స్వయంగా నాగరత్నంను పిలిపించి "ది బెస్ట్ టీచర్" అవార్డు/సర్టిఫికెట్ అందజేసి అభినందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా కంద పెద్ద నర్సింహా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హెడ్‌మాస్టర్ నాగరత్నంను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ఆయన చేసిన కృషిని పలువురు కొనియాడారు.


ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగల్ల అనిత, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, సకీలాల శ్రీను,తదితరులు పాల్గొని నాగరత్నంను అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# రాణిగంజ్ డిపో మేనేజర్ గారికి డిపో నూతన కమిటీ పరిచయ కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 15 ఆగస్టు**





ఈ రోజు (తేదీ 15.08.2026) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బాబు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే ఇన్-సర్వీసులో ఉన్న శ్రీ ఈదురు వెంకన్న గారి ఆదేశాల మేరకు, స్టేట్ సెక్రటరీ మరియు సికింద్రాబాద్ రీజియన్ ఇన్-ఛార్జ్ శ్రీ నాగేష్ పటేల్ గారి ఆధ్వర్యంలో రాణిగంజ్ డిపో కమిటీని డిపో మేనేజర్ ( డి ఎం ) శ్రీ రవిందర్ నాయక్ గారికి పరిచయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ శ్రీ మహమ్మద్ రషీద్, గారు, సెక్రెటరీ శ్రీ శ్రీనివాస్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కుమార్ గారు, డిప్యూటీ వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీ తేజస్విని గారు మరియు కమిటీ సభ్యులను డీఎం గారికి పరిచయం చేశారు.

కమిటీని అభినందిస్తూ డీఎం గారు మాట్లాడుతూ, "సంస్థ మనందరిదీ, అందరం సమిష్టిగా పనిచేయాలి అని మరో పి స్కేల్ కూడా తీసుకోవాలి అని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం సంస్థ ప్రగతి కోసం ప్రస్తుత ప్రభుత్వం ప్రతినెలా 300 కోట్ల రూపాయలు చెల్లిస్తుంది అని, కార్మికుల సంక్షేమం కోసం దశాబ్దాల చరిత్రతో ఆవిర్భవించిన ఈ ఎంప్లాయిస్ యూనియన్ సంస్థ ప్రగతి కోసం యాజమాన్యానికి సహకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా మారుతున్న ఈ తరుణంలో రిక్రూట్‌మెంట్ జరిగే వరకు విధి నిర్వహణలో కార్మికులు యాజమాన్యానికి సహకరించాలని పిలుపునిచ్చారు".

తదనంతరం ఎం ఎఫ్ శ్రీ సునీత గారిని , సి ఐ శ్రీ యం.డి. అలీ గారిని, ఇవి సి ఐ శ్రీ రాజశేకర్ గారిని, ఏ ఎమ్ ఎఫ్ గోవిందు గారిని , విజిలెన్స్ ఇంచార్జ్ అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ రేణుక గారు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ గారు, జోనల్ జాయింట్ సెక్రెటరీ శ్రీ గోపాల్ గారు, రీజినల్ జాయింట్ సెక్రెటరీ శ్రీ శ్రావణ కుమార్ బిట్లా , మరియు డ్రైవర్, కండక్టర్ సోదర సోదరీమణులు మరియు గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల సువిద్య స్మార్ట్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా :-ఆగస్టు 15**




జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, వివిధ నృత్య ప్రదర్శనలకు అనుగుణంగా అలంకరించిన చిన్నారులు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమేశ్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. అలాగే నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దీంతో సువిద్య స్మార్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# ఎంపీ మల్లు రవికి కాంగ్రెస్ నేతల స్వాగతం.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



అమనగల్ పట్టణంలో శనివారం నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ మల్లురవికి ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో ఆమనగలు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, డిసిసి కార్యదర్శి వసుప్పుల మానయ్య, రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం, మాజీ ఎంపీపీ ధనుంజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ నాయక్, కృష్ణ ,శ్రీను నాయక్, శ్రీధర్ ,రాగ్య నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు.

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ గారు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి చాటిన అలైబలై టీం.. ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**ఏఎస్ రావు నగర్ (మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా) 15 ఆగస్టు (జనసముద్రం న్యూస్):**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని అనుపురం కాలనీలో అలైబలై టీం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘసంస్కర్త శ్రీశైలం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అలైబలై టీం సభ్యులకు, అన్నపురం కాలనీ వాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో అలైబలై టీం ప్రతినిధులు హరి, అజయ్, విజయ్, నాగరాజ్, రఘునాథ్, నరేష్, అమర్‌నాథ్, సంగమేశ్వర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య సేవలకు గుర్తింపు.. జంపాల రాధికకు ఉత్తమ ఆశా వర్కర్ పురస్కారం

**ఎల్కతుర్తి ఆగస్టు 15(జనసముద్రం)**



ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో విశేష సేవలు అందించిన ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న జంపాల రాధికకు ఉత్తమ ఆశా వర్కర్ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఇన్‌చార్జి కలెక్టర్ రవి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జంపాల రాధిక అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ ఆశా వర్కర్‌గా అవార్డు అందుకోవడం పట్ల ఎల్కతుర్తి మండల ప్రజలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంపాల రాధికకు పలువురు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత సేవాభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తూ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఎల్కతుర్తి మండలంలోని ఇతర ఆశా వర్కర్ల సేవలను కూడా ప్రభుత్వం గుర్తించి, వారి సేవలను ప్రోత్సహించడంతో పాటు ఉత్తమ ఆశా వర్కర్ అవార్డులు అందుకునేలా ప్రోత్సాహం కల్పించాలని పలువురు కోరారు.

# గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**●రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం**

**●బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, ఆగస్టు 15 :-**

గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం





కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని,

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మధిర నియోజకవర్గం బోనకల్‌లో నిర్మాణంలో ఉన్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్" పనులను డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. తరగతి గదులు, హాస్టల్ సముదాయాలు, ల్యాబ్‌లు, కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణాలను పరిశీలించి, కార్మికుల సంఖ్యను పెంచి క్యాలెండర్ ప్రకారం పనులను వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యమవుతుంది. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజ నిర్మాణం జరుగుతుంది. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా విద్యార్థులంతా ఒకేచోట చదువుకోవాలి. అప్పుడే వారిలో వసుధైక కుటుంబ భావన బలపడుతుంది. ఈ సమున్నత లక్ష్యంతోనే రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ బిడ్డలు అక్షరాన్నే ఆయుధంగా మలుచుకొని ఉన్నతంగా ఎదగాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 15**

హైదరాబాద్: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ -- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొండోజు అశోక్ చారి దేశ ప్రజలకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు కుల, మత, ప్రాంత, భాష అనే ఎలాంటి భేదాలు లేకుండా ఎంతోమంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రజాస్వామ్య భారతదేశంలో జీవిస్తున్నామని అన్నారు.

స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి



సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం, న్యాయం లభించే సమాజాన్ని నిర్మించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని కొండోజు అశోక్ చారి అన్నారు.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవంతో జీవించే హక్కును కల్పించిందని, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ వివక్షలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి పౌరుడి హక్కులను గౌరవిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, మానవ హక్కులను పరిరక్షించే భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులందరికీ హృదయపూర్వక ఘన నివాళులు అర్పిస్తూ, భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

-- కొండోజు అశోక్ చారి
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు
హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్

# భద్రాచలం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ పోరాట స్ఫూర్తి, నాటి నేతల దార్శనిక నాయకత్వం, సకల జనుల త్యాగపూరిత భాగస్వామ్యంతోనే నేటి స్వతంత్ర భారతం ఆవిర్భవించిందని బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ అన్నారు

భద్రాచలం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారు కలలు కన్న భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భద్రాచల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మానే రామకృష్ణ పిలుపునిచ్చారు.

అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలకు భారీగా హాజరు

**●దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ఎల్కతుర్తి ఆగస్టు 15(జనసముద్రం)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను నాయకులు స్మరించుకున్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసేవ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, జాతీయతా భావాలను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని



పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిరురాల వెంకటేష్, ఉపాధ్యక్షులు అంభిరు శ్రీనివాస్, కనుకుంట్ల రమణాచారి, కడారి ప్రసాద్, కార్యదర్శులు కోడం రమేష్, గణేష్ శ్రీనివాస్, మాటూరి విద్యాసాగర్, చిర్ర శ్రీనివాస్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు నాంపల్లి మమత, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామల సురేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సంపత్ రావు, జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు గూడెం నాగరాజు, కోశాధికారి హింగే దేవావరావు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు, మండల మాజీ అధ్యక్షులు కూడితడి చిరంజీవి, కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, మూషికే వెంకటేష్, ఆడపు శ్రీ వర్ధన్, గూడెల్లి శ్రీను, పెరుగు మధు, నాంపల్లి అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ మంతుర్తి సమ్మయ్య, ఠాకూర్ శంసింగ్, సుకినే సుధాకర్, సాంబశివరెడ్డి, వడ్లకొండ రమేష్, రాజేందర్, రగోతం రెడ్డి తదితరులు హాజరయ్యారు. మాజీ సర్పంచులు నిరంజన్ రెడ్డి, బూర్గుల రామారావు, కూడుతడి రాజు, భాస్కర్ రావు, బీజేవైఎం నాయకులు రామకృష్ణ, సల్పాల కిరణ్, చేరాల రంజిత్, మాధవరావు, కపి వర్ధన్, జయేందర్, సాతురి ప్రభాకర్, రిటైర్డ్ ఏఎస్ఐ సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ పోలు శివతో పాటు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 25వ వార్డు లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 15;**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణం లోని 25వ వార్డు లో ఉన్నటువంటి స్కూల్ లో జరిగినటువంటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు 25వ వార్డు ఇంచార్జి దొడ్డా. చందు పాల్గొని జాతీయ జండాను ఎగరావేయటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కుల, మత, ప్రాంతాలకు



అతీతంగా మన దేశ ఐక్యతను చాటే అతి పెద్ద పండగ పంద్రాగస్టు వేడుకలను దేశభక్తితో, సరికొత్త స్ఫూర్తితో జరుపుకుందాం. సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం. వికసిత్ భారత్ నిర్మాణంలో భాగం అవుదాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్ , ఖబీర్ మాస్టారు , మహిళా టీచర్స్ , స్కూల్ స్టాఫ్, స్కూల్ విధ్యా కమిటీ చైర్మన్ , వార్డు నాయకులు షేక్. బాషా , చిరుమామిళ్ల. శేఖర్ , కొమ్ము. ప్రసాద్ , దొడ్డా. గోపి పాల్గొనటం జరిగింది.

# రాణిగంజ్ డిపో నూతన కమిటీ పరిచయ కార్యక్రమం..

**కార్మికుల సంక్షేమం.. సంస్థ ప్రగతికి సమిష్టిగా కృషి చేయాలి: డీఎం రవీందర్ నాయక్**

**సికింద్రాబాద్ 15 ఆగస్టు (జనసముద్రం న్యూస్):**

రాణిగంజ్ డిపో నూతన కమిటీ పరిచయ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఈదురు వెంకన్న ఆదేశాల మేరకు, స్టేట్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజియన్ ఇన్‌ఛార్జ్ శ్రీ నాగేష్ పటేల్ ఆధ్వర్యంలో నూతన డిపో కమిటీని డిపో మేనేజర్ శ్రీ రవీందర్ నాయక్‌కు పరిచయం చేశారు.

ఈ సందర్భంగా డిపో ప్రెసిడెంట్ మహమ్మద్ రషీద్, సెక్రటరీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, డిప్యూటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్విని తదితర కమిటీ సభ్యులను డీఎంకు పరిచయం చేశారు.

అనంతరం డీఎం రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. సంస్థ మనందరిదని, అందరం సమిష్టిగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థ ప్రగతి కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.300 కోట్లను చెల్లిస్తోందని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఎంప్లాయీస్



యూనియన్ సంస్థ అభివృద్ధికి యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా మారుతున్న ఈ తరుణంలో, కొత్త రిక్రూట్‌మెంట్ జరిగే వరకు కార్మికులు విధి నిర్వహణలో యాజమాన్యానికి సహకరించాలని డీఎం పిలుపునిచ్చారు. సంస్థ ప్రగతికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

తదనంతరం ఎంఎఫ్ శ్రీమతి సునీత, సీఐ శ్రీ ఎం.డి. అలీ, ఈవీసీఐ శ్రీ రాజశేఖర్, ఏఎంఎఫ్ గోవింద్‌తో పాటు విజిలెన్స్ ఇన్‌ఛార్జ్ అధికారులను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ రేణుక, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జోనల్ జాయింట్ సెక్రటరీ శ్రీ గోపాల్, రీజినల్ జాయింట్ సెక్రటరీ శ్రీ శ్రావణ్ కుమార్ బిట్లా, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గర్ల్స్) లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ZPHS (Girls) -జమ్మికుంట ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం రాజయ్య SA
ZPHS (Girls) - జమ్మికుంట

**చదువే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది**
**పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సతీష్**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 ఆగష్టు**

జమ్మికుంట (బాలికలు) ఉన్నత పాఠశాలలో శనివారం రోజున 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంతరాన్ని అంటే విధంగా చాలా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సతీష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల జీవితాల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పునాది అని పేర్కొన్నారు.

ఆ మహనీయుల జీవిత గాథలను ఎప్పుడూ స్మరించుకుంటూ వారు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

చదువు తోనే విద్యార్థులు తమ జీవితాన్ని సన్మార్గము వైపు మార్చుకోవాలని సూచించారు. అందుకు నవ సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులే విద్యార్థులకు దిశా నిర్దేశకులు అని పేర్కొన్నారు.

తదనంతరం గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని మహాలక్ష్మి కి కె. యన్.ఆర్.ఫౌండేషన్ సంస్థ వారు మెరిట్ విద్యార్థిని కి గోల్డ్ మెడల్ తో పాటు నగదు అందజేశారు.

ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు డి. సతీష్ తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు రాం. రాజయ్య, వట్టెపల్లి ప్రకాష్, శ్రీలత, రమాదేవి, వెంకటేశ్వర్లు బి.భాగ్యలక్ష్మి, వి. శ్రీలత, టి. వీరాచారి, యం. ఐలయ్య, సి. హెచ్. రామకుమారి పి. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15, 2026:**





80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను భీమారం మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి,-పున్నం చంద్, బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మాడే మల్లేష్, పద్మశాలి సంఘ భవనం వద్ద పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుడిమల్ల వెంకటేశ్వర్లు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద జి. సుబ్బారెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద బ్యాంకు మేనేజర్ సతీష్, జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితం : ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 15.**

– ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



మణుగూరు మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతలతో భారతదేశాన్ని మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలందరికీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 15.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో, అటవీ శాఖ, పోలీస్ స్టేషన్ ఏడుళ్ల బయ్యారం, పినపాక , జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, మండలంలోని వివిధ విద్యార్థుల వసతి గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, మండలంలోని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సమర్పించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణల అనంతరం అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను నేటి తరం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని, వారి త్యాగాలు, ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని , ఐక్యత, సమగ్రత, సోదరభావంతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు, యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ వేడుకలు దోహదపడుతున్నాయని అన్నారు. దేశభక్తి స్ఫూర్తితో నూతన సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మండలంలోని యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

# వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **భారత్ మాతాకీ జై.. హమారా భారత్ మహాన్**

**హనుమకొండ ఆగస్టు 15(జనసముద్రం)**






చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలోని కేంద్ర పురావస్తు శాఖ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పురావస్తు శాఖ తెలంగాణ రాష్ట్ర సూపరింటెండెంట్ డాక్టర్ నిహీల్ దాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వరంగల్ జోన్ కేంద్రంగా సూపరింటెండెంట్ స్థాయి అధికారి జాతీయ జెండా ఎగురవేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ నిహీల్ దాస్ మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల కృషి, పట్టుదల, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయని అన్నారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారని, జైళ్లలో చిత్రహింసలు అనుభవిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తుచేశారు. వారి త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కుల, మత, వర్గ, జాతి భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరూ సోదరభావంతో జరుపుకునే జాతీయ పండుగ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ సేవలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ కలలుగన్న నిజమైన స్వేచ్ఛాయుత, సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మహిళలు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా సంచరించగలిగే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారానే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థం చేకూరుతుందని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి పేరిట నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్జర్వేషన్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, పురావస్తు శాఖ కోఆర్డినేటర్ ఎన్. నిరంజన్, దేవాదాయ శాఖ సిబ్బంది మధుకర్‌తో పాటు పురావస్తు, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైహింద్.. భారత్ మాతాకీ జై.. హమారా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు.

# కొమురం భీమ్ కూడలిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 15.**

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ.**



కరకగూడెం మండలం , భట్టుపల్లి గ్రామంలోని కొమురం భీమ్ సెంటర్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలేబోయిన వెంకటనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని అన్నారు. వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రాజ్యాంగ హక్కులు, ఆదివాసీ చట్టాలు, 5వ షెడ్యూల్, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెంకటనారాయణ అన్నారు.

ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గండి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి

కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్మర్‌పల్లి గండి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వామివారి సేవలో పాల్గొన్నారు.

అనంతరం పక్కనే ఉన్న పార్టీ హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు బాపూజీ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, మెట్‌పల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జువ్వాడి కృష్ణారావు

# చేయూత పెన్షన్‌ల దరఖాస్తుల స్వీకరణ



**కందుకూరు న్యూస్ (ఆగస్టు 15)జనసముద్రం**

సాయిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ కొంగళ్ల అనిత ఆధ్వర్యం లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేయూత పెన్షన్‌ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హత కలిగిన వారు పెన్షన్ కోసం దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పంచాయతీ కార్యదర్శి తిరుపతి పర్యవేక్షించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొంగళ్ల అనిత సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సాయిరెడ్డిగూడ గ్రామ పంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కందుకూరు న్యూస్ (ఆగష్టు15) జనసముద్రం**



సాయిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొంగళ్ల అనిత జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సర్పంచ్ కొంగళ్ల అనిత మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 15.**






స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు చెందిన అధికారులకు ఉత్తమ ఉద్యోగులుగా సేవా అవార్డులు లభించాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో ప్రతిభ కనబరుస్తున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసలు అందుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, సర్వేయర్ నరేష్, జీపీఓ వెంకటమ్మ ఈ అవార్డులను భద్రాచలంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన పతాకావిష్కరణలో ఉత్తమ ఉద్యోగిగా పినపాక మండలం ఎంపీడీవో సంకీర్త్ , పినపాక ఏపీవో వీరభద్ర స్వామి ప్రశంసా పత్రాన్ని మంత్రి తుమ్మల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది వారిని అభినందించారు. మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకోవడంతో మండల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**మొగల్తూరు ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి**

మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం దేశభక్తిని చాటుతూ వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు ప్రసంగించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఎంపీడీవో త్రిశూలపాణి, మొగల్తూరు ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీవో నవీన్, జి ఎస్ డబ్ల్యు ఎస్ పరిధి ఎంపీడీవో సూర్యనారాయణ, స్కూల్ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

# నాటి త్యాగ మూర్తులతోనే నేటి శ్వాస పీలుస్తున్నాం...

- త్యాగమూర్తుల పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛ.
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు.
- నిజవళ్ళి సచివాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ.
- మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలి.



**కుందుర్పి , ఆగస్టు 15 (జనసముద్రం న్యూస్):**

మండల పరిధిలోని నిజవళ్ళి గ్రామ సచివాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడారని గుర్తు చేశారు.

నాటి త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనేది ఎంతోమంది మహనీయుల పోరాటం, త్యాగం, పట్టుదలతో సాధించిన గొప్ప విజయమని తెలిపారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళులు అర్పించారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, విద్య, సామాజిక సమానత్వం కోసం ప్రజలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని అన్నారు. విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు.

గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

జాతీయ జెండా మన దేశ గౌరవానికి ప్రతీక అని, జాతీయ పతాకాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయ పరిసరాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామాంజనేయులు, పారిశుద్ధ్య కార్మికులు దేమయ్య,దుర్గేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ జయకృష్ణ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నరసాపురం ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భారత దేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకునినరసాపురంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు పురాణం గణేష్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భారత స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని చాటేలా అర్చకులు పురాణం గణేష్ స్వామి వారిని త్రివర్ణ పతాకాన్ని పోలిన ప్రత్యేక వస్త్రాలు, వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో నయనానందకరంగా అలంకరించారు. జాతీయ జెండా రంగులను ప్రతిబింబించేలా చేసిన ఈ విశేష అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తిభావంతో పాటు దేశభక్తి స్ఫూర్తితో విరాజిల్లాయి.

# స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పండగలా నిర్వహించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో గండవరం గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో సందడి నెలకొంది. యువత, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొనారు.

ఈ సందర్భంగా గండవరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. యువతలో దేశం పట్ల బాధ్యత, జాతీయ సమైక్యత, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం మున్సిపల్ జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.

స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎంతోమంది మహనీయుల జీవితాలు, కుటుంబాల త్యాగాలు, ఎన్నో పోరాటాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

అనంతరం నెల్లూరు బైకర్స్ క్లబ్ బాబి ఆధ్వర్యంలో విద్యార్థులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల చదువుకు అవసరమైన పుస్తకాలు, పెన్సిళ్లు, స్లేట్లను పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడంతో పాటు వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గండవరం ఆలయ చైర్మన్ మాలకొండయ్య , నీటిపారుదల శాఖ ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి , గండవరం సర్పంచ్ బచ్చు సురేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 197678 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఘనత: ఏపీ ఆర్ జె సి లో యు బ్లాక్ ఓపెన్ ఏరినా ప్రారంభం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 15**

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్‌లో 197678 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో అభివృద్ధి చేసిన యు బ్లాక్ మల్టీపర్పస్ ఓపెన్ ఎయిర్ ఏరినా ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 197678 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా ప్రారంభించారు. 197678 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తమ పాత విద్యాసంస్థపై ఉన్న అభిమానంతో, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారంగా యు బ్లాక్ ఓపెన్ ఏరియా అభివృద్ధికి నిధులు సమకూర్చారు. వారి ఆర్థిక సహకారంతో ప్రాంగణంలో ఫ్లోరింగ్, మెట్లు, నడక మార్గాలు, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టారు.

ఈ అభివృద్ధి చేసిన ప్రాంగణం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి, స్టడీ అవర్ ,సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు, క్రీడా మరియు ఇతర కళాశాల కార్యక్రమాలను నిర్వహించేందుకు



ఉపయోగపడేలా మల్టీ పర్పస్ ఓపెన్ ఎయిర్ ఎరీనా “”గా నామకరణం చేసినారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి మాట్లాడుతూ, తమ విద్యార్థి దశలో చదువుకున్న కళాశాల అభివృద్ధికి 197678 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. వారి సేవాభావం ప్రస్తుత మరియు భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

“విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దిన కళాశాలకు తిరిగి ఇవ్వాలనే భావనతో పూర్వ విద్యార్థులు అందించిన ఈ సహకారం నిజంగా భావితరాలకు ఒక విలువైన బహుమతి” అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో 197678 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, జాయింట్ సెక్రటరీ రమేష్ నాయుడు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో రూపుదిద్దుకున్న ఈ మల్టీపర్పస్ ఓపెన్ ఎయిర్ ఏరినా కళాశాల ప్రాంగణానికి మరింత శోభను తీసుకురావడంతో పాటు విద్యార్థుల బహుముఖ అభివృద్ధికి ఉపయోగపడనుంది.

197678 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారం భావితరాలకు ఒక చిరస్మరణీయ బహుమతి

ఫోటో: యు బ్లాక్ ఓపెన్ ఏరియాను ప్రారంభిస్తున్న 1976-78 బ్యాచ్ కు చెందిన ఎస్. రాజశేఖర్ శర్మ, సి హెచ్. శ్రీనివాస రామారావు తదితరులు.

## నెల్లూరు వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన.

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు, ఆగస్టు 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి ,వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ జండాను ఎగరవేసి, జెండా వందన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా లిదేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

ఎందరో త్యాగధనుల.. పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం .

ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. నేడు దేశ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

రాష్ట్రంలో స్వాతంత్రానికి ముందున్న పరిస్థితులు



అయితే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రెడ్ బుక్ పాలన ఫలితంగా.. స్వాతంత్రానికి ముందున్న చీకటి రోజులను ప్రజలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జరుగుతున్న అన్యాయాలను ..ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడం, చూస్తుంటే..రాష్ట్రంలో పరిస్థితులు బ్రిటిష్ పరిపాలన కంటే దారుణంగా తయారయ్యాయన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రావాలని

మళ్లీ ఈ రాష్ట్రంలో చీకటి పరిపాలన పోయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు. ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే, ఈ చీకటి రోజులు తొలగిపోతాయని ప్రజలందరూ భావిస్తున్నారని అన్నారు.

వైయస్ జగన్ మోహన్ రెడ్డిమళ్ళి ఈ రాష్ట్రానికిముఖ్య మంత్రి

రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళి ముఖ్యమంత్రి అవుతారని,అప్పుడు ఈ రాష్ట్రంలో చీకటి పాలన కనుమరుగై,ప్రజల కష్టాలన్ని తొలగిపోతాయన్నారు.

జగనన్నపాలనలో ప్రతి పేదవాడికి విద్యా, వైద్యం, సంక్షేమంతో పాటురాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

ఈ రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలోజిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరుల త్యాగం స్ఫూర్తిగా ప్రజాసేవే మన సంకల్పం గా సాగుదాం

- కిషోర్ గునుకుల-జనసేన
- ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నెల్లూరు, ఆగస్టు 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు సిటీ 16వ డివిజన్‌లోని గుర్రాలమడుగు సంఘం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి స్ఫూర్తితో వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కిషోర్ గుణుకుల మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనం ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు కలలు కన్న బలమైన, సమానత్వంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి



విముక్తి మాత్రమే కాదు. అవినీతి, అన్యాయం, పేదరికం, అసమానతలపై పోరాడటమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తిఅని అన్నారు.

జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, నిజాయితీ, బాధ్యత, సామాజిక న్యాయం అనే విలువలకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయాల్లో ఒక కొత్త మార్పుకు నాంది పలికారని కిషోర్ గుణుకుల పేర్కొన్నారు. ప్రజలే ముందు,ప్రజా సంక్షేమమే లక్ష్యం అనే జనసేన సిద్ధాంతంతో ప్రతి కార్యకర్త ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, దేశ నిర్మాణంలో యువత మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తిని కేవలం ఒకరోజు వేడుకగా కాకుండా ప్రతిరోజూ ప్రజాసేవ, సామాజిక బాధ్యత, దేశాభివృద్ధి రూపంలో ఆచరణలో చూపించాలని అన్నారు.

ఈ సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మన నెల్లూరు నగర అభివృద్ధిలో కూడా ప్రజలందరూ భాగస్వాములు కావాలని కిషోర్ గునుకుల కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగేంద్ర బాలూ, నరహరి, ప్రశాంత్ గౌడ్, లత, హరి,జనసైనికులు పాల్గొని భారత్ మాతాకీ జై, వందే మాతరం, జై జనసేన నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అనంతపురంలో జనసేన మహిళా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15 అనంతపురం అర్బన్ :**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ మహిళా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ మహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత జెండా ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ, ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేటి స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలు పోషించిన పాత్ర మరువలేనిదని



పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న భవ్య భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు యువత నడుం బిగించాలని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, వీర మహిళలు శైలజ, లక్ష్మి, శ్రీదేవి, ధార్భి, జయంతి, నాయకులు సాదినేని కార్తిక్, ప్రసాద్తో పాటు వృత్తి విద్యలో శిక్షణ పొందుతున్న మహిళలు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధవీడు మదరసాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అర్ధవీడు ఆగస్టు 15 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలం అర్ధవీడు గ్రామంలోని మదరసాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదరసా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

ఈ సందర్భంగా మదరసా కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మదరసా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహంతో మదరసా ప్రాంగణం సందడిగా మారింది.

కార్యక్రమంలో మదరసా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి:ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు15 గోపాలపురం ప్రతినిధి.**



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు మరియు సమరయోధుల త్యాగాలు మరువలేనివని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. గోపాలపురం డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా గౌరవ వందనం సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతోమంది కఠిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్య ఫలాలు దక్కాయని గుర్తుచేశారు. దేశ అభివృద్ధిలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనగా వారందరికీ ఎమ్మెల్యే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుమ్మలచెరువు జడ్పీహెచ్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తుమ్మలచెరువు ఆగస్టు 15 (జన సముద్రం న్యూస్)**

తర్లుపాడు మండలం తుమ్మలచెరువు జడ్పీహెచ్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు.

2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ డా. షేక్ మహబూబ్ వలి నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000, ద్వితీయ స్థానానికి రూ.6,000, తృతీయ స్థానానికి రూ.4,000 చొప్పున బహుమతులు అందించారు.

ఈ సందర్భంగా డా. షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యతోనే పేదరికం,నిరుద్యోగాన్నిజయించవచ్చన్నారు. 2026-27 విద్యా సంవత్సరంలోనూ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు ఇదే విధంగా నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.

అనంతరంపాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు డా. షేక్ మహబూబ్ వలిని పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణంతో ఉత్తమ జీవన ప్రమాణాలు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 15**

మహిళా సాధికారితకు స్త్రీ శక్తి పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలందరికీ ఉత్తమ జీవన ప్రమాణాలను పెంచిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా స్థానిక మహిళా సంఘాలు, కూటమి పార్టీల మహిళ నేతల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మొదటి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా బస్సులో మహిళలను ఆప్యాయంగా పలకరించి, ఉచిత ప్రయాణానికి సంబంధించిన టికెట్లను వారి అందించారు. బస్టాండ్ నుంచి రాయవరం జంక్షన్ వరకు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే.., సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాలను తీసుకొచ్చిందని వివరించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, డ్వాకా రుణాలు,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చేందుకు ప్రత్యేక బ్యాంకు రుణాలు వంటివి ఎన్నో ప్రభుత్వం అందజేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సాధనలో యువత భాగస్వామ్యం కీలకం

- 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం మనందరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- కలెక్టరేట్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు





**నెల్లూరు, ఆగస్టు 15: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు కలెక్టరేట్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల కలెక్టరేట్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత్ మాతాకీ జై నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని కలెక్టర్ నింపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, మనపై, ముఖ్యంగా యువతపై ఎంతో పెద్ద బాధ్యత ఉందన్నారు. స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్, వికసిత్ భారత్ దిశగా మనం ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు రాబోయే సంవత్సరాల్లో ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనకు స్వాతంత్ర్యం అందించేందుకు మహాత్మా గాంధీ, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను, వారు పడిన కష్టాలను మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశాభివృద్ధిలో మనం కూడా ఏదో ఒక విధంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రాబోయే సంవత్సరాల్లో మరింత కష్టపడి 2047 నాటికి స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్‌గా ప్రతి ఒక్కరికీ తాను ఒక విజ్ఞప్తి చేస్తున్నానని, తమకు సాధ్యమైనంత మేరకు భారతదేశ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. దేశ ఐక్యత కోసం పనిచేయడంతో పాటు మన దేశానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన.





**నెల్లూరు, ఆగస్టు 15 : జనసముద్రంజిల్లా ప్రతినిధి**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్లతో కలిసి మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని, జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు వివరించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పొదలకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, నెల్లూరు అవెన్యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ముత్తుకూరు, శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ బుజబుజ నెల్లూరు, గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, పొదలకూరులోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తిని ఉట్టిపడేలా అందరినీ ఆకట్టుకున్నాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల విద్యార్థులను అభినందించారు.

**రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన వివిధ శాఖల శకటాలు**

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సాగిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల శకటం, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, జిల్లా విద్యాశాఖ, పరిశ్రమల శాఖ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, మత్స్యశాఖ, ఏపీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, జిల్లా అగ్నిమాపక శాఖ శకటాలు తమ శాఖల పనితీరును అద్దం పట్టేలా ప్రదర్శనలు ఇచ్చాయి. ఇందులో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ శకటానికి మొదటి స్థానం, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల శకటాలకు ద్వితీయ స్థానం, జిల్లా వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ శకటాలకు తృతీయ స్థానం లభించాయి.

**స్టాళ్లను సందర్శించిన మంత్రి నారాయణ, కలెక్టర్**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. ఐసిడిఎస్, మెప్మా, వైద్యారోగ్యశాఖ, ఐటిడిఎ, హ్యాండ్లూమ్స్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు మంత్రి నారాయణ, కలెక్టర్‌కు వివరించారు.

**ఆస్తులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ, కలెక్టర్**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం ఎగ్ కార్టులను మహిళలకు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఆరుగురు లబ్ధిదారులకు రూ.35 వేల విలువ కలిగిన ఎగ్ కార్టు, రూ.15 వేల విలువ గల వంట పాత్రలు కలిపి మొత్తం రూ.50 వేల విలువ గల యూనిట్‌ను 100 శాతం సబ్సిడీతో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు అందించారు. అలాగే రూ.13 లక్షల విలువైన ఫిష్ కంటైనర్‌ను లబ్ధిదారునికి అందించారు. పీఎం అజయ్ 11 ద్వారా ఐదుగురు లబ్ధిదారులకు రూ.3 లక్షల విలువ చేసే ఆటోలను అందించారు. మంత్రి నారాయణ స్వయంగా ఆటోలు నడిపి లబ్ధిదారులకు ఆటోలను అందజేశారు. ఈ ఆటోలను సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి పొందాలని లబ్ధిదారులకు సూచించారు.

అలాగే ఐటిడిఎ ఆధ్వర్యంలో ఆరుగురు మత్స్యకారులకు సైకిల్, వలతో కూడిన యూనిట్లను పంపిణీ చేశారు. ఒక్కొక్క యూనిట్ విలువ రూ.10 వేలు కాగా, సబ్సిడీతో వీటిని అందిస్తున్నట్లు ఐటిడిఎ అధికారులు తెలిపారు.

**విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, పోలీసు అధికారులకు సేవా పతకాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నందన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, జిల్లాస్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**నసముద్రం న్యూస్ అమడగూరు 15/08/2026**



అమడగూరు మండలంలో తాసిల్దార్ ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ జడ్పీహెచ్ హైస్కూల్ ఆఫీసులలో ఉన్నత అధికారులు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మన భారతదేశ ఆగస్టు 15 తేదీ శనివారంజెండా ఎగరవేసి స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి ప్రకాష్ మాట్లాడుతూభారత దేశ ఔన్నత్యం కోసం , దేశ భక్తి భావం ప్రతి పౌరుడిలో నింపడం కోసంర్యాలీల రూపంలో , ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎరుగురవేసి కులం మతం వర్గం ప్రాంతం అనే తారతమ్యం లేకుండా మన దేశ ఐక్యతను చాటాలని పిలువును ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో శకుంతల మాట్లాడుతూదేశ భక్తిని పెంపొందించే నిర్వహించి దేశ పౌరుల్లో దేశం పట్ల అంకిత భావాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాలని ఆదేశించడం జరిగింది.అందులో ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ .ప్రతి ఒక్కరూ దేశసమగ్రతకు , దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కృషి చెయ్యాలని , దేశం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనుల పోరాట ఫలితమే మనం నేడు సంభవిస్తున్న స్వాతంత్యం అనే స్వేచ్ఛ వాయువు అని గ్రహించి దేశం పట్ల విదేశాలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్న వారి భరతం పట్టాలని కులాలు , వేరైనా మతాలు వేరైనా ప్రాంతాలు వేరైనా మనం అంతా భారతీయులం దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేసే రేపటి పౌరులం అనేలా నేటి యువత ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉందంటూ దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా యూత్ అసోసియేషన్ కమిటీ వారు పదవ తరగతి పాస్ అయిన పిల్లలకు మూడు వేల రూపాయలు బహుమతి ఇవ్వడం జరిగింది అదేవిధంగా కరెంట్ ఆఫీస్ లో వారి సిబ్బందితో కలిసి నడవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపి జెండా ఎగరవేయడం జరిగింది వేడుకలు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి ప్రకాష్ ఎంపీడీవో శకుంతల ఈఓఆర్డి రాజశేఖర్ డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి సచివాలయం మండలాధికారి మద్దిలేటి అమడగూరు యూత్ అసోసియేషన్ కమిటీ వారు అశోక్ సురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు హౌసింగ్ ఏఈ స్టోర్ డీలర్లు వీఆర్వోలు కరెంటు వారి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 15**

నాగార్జున సాగర్ విజయపురి సౌత్ ఇరిగేషన్ కార్యాలయం, విజయపురిసౌత్ ,లోని ఫిల్టర్ హౌస్ నందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను . జె ఈ హిమబిందు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతి పిత మహాత్మా గాంధి చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది తో కలసి ప్ర తిజ్ఞ కార్య క్రమాన్ని నిర్వహించారు. తదనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలపన గావించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతు స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే మనకి స్వాతంత్రం అని, దానితోనే మనము స్వేచ్ఛ వాయువులను పీల్చుకోగలుగుతున్నామని, స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితమే నేటి మన స్వాతంత్రం దినోత్సవ వేడుకలని ఆమె అన్నారు.జాతీయ

పండు కు కార్యక్రమంలో అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో అబ్దుల్లా,

శామ్యూల్, యాంపల్లి శ్రీనివాసరావు, తుంబనాధం, గొల్లా వెంకటేశ్వర్లు,

డికబాబు, రఫి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా భవన్ లో ఘనంగా నిర్వహించిన 80వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా వందనం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఈ సందర్బంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,సువిశాల భారతదేశంలో 1885 నుండి కాంగ్రెస్ పార్టీ తన వంతు కృషి చేస్తుంది.స్వాతంత్ర్య కోసం, స్వాతంత్ర్యం తరువాత భారత నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ తనవంతు కృషి చేస్తుంది. నెహ్రూ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లాంటి నాయకత్వంలో సాంకేతికంగా అభివృద్ధి చెందింది. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన లిబరైజేషన్, గ్లోబలైజేషన్ లాంటి సంస్కరణల ద్వారా ప్రపంచంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలపడింది భారతదేశంలో లౌకికవాదం బాధ్యత తీసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు అందాలి, సమాన అవకాశాలు అందేలా కాంగ్రెస్ పార్టీ బీజం వేసింది.ప్రతి పౌరుడికి గుర్తింపు ఉండే విధంగా ఆధార్ కార్డు కాంగ్రెస్ పార్టీ ఆలోచన నుండి వచ్చినవి. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో భిన్నత్వంలో ఏకత్వం ఉండేలా కాంగ్రెస్ పార్టీ పనిచేసింది. 12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో దేశంలో ప్రజాస్వామ్య విలువలు లేకుండా పోయాయి ప్రజల హక్కులను హరిస్తున్నారు. బిజెపి ప్రభుత్వంలో దేశ ఆర్థిక పరిస్థితి క్షిణించింది.స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం, న్యాయ వ్యవస్థలను బిజెపి నిర్వీర్యం చేసింది. బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జెన్ జీ ఆధ్వర్యంలో మరో స్వాతంత్ర్య ఉద్యమానికి సిద్ధం కావల్సిన పరిస్థితి ఏర్పడింది.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తుంది. బిజెపి ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలపై జియస్టి భారం మోపడం వల్ల మూతపడుతున్నాయి. ఎంతోమంది ఉపాధిని కోల్పోయి బాధపడుతున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం బిజెపితో పోరాడుతుంది.కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం. అందరూ కాంగ్రెస్ పార్టీతో నడవాలి. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ గారు సీనియర్ నాయకులు తలారి బాల సుధాకర్ ఉడత వెంకట్రావు డాక్టర్ యశోద పచ్చ మధు రాజగోపాల్ రెడ్డి అడ్వకేట్ సుధీర్, సంజయ్ , చేరెడ్డి రత్నారెడ్డి , జగదీష్ ,అల్లావుద్దీన్ మల్లీ కిషోర్ రెడ్డి, కిషోర్, ఎన్ ఎస్ యు ఐ రాజా, ఉన్నం నాగరాజు , రాజేష్,అజ్ అల్ హనీఫ్, మల్లికార్జున్ రెడ్డి, హుస్సేన్ భాష, సేవాదళ్ సుజాత, మంజుల, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన స్వతంత్ర దినోత్సవ ఉత్సవాలు

## స్వతంత్ర దినోత్సవం సందర్భముగా అవినీతి కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన నాయకులు కార్యకర్తలు

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఆగస్టు16,**

అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ 'లంచం ఇవ్వము లంచం తీసుకోము' అని ప్రతిజ్ఞ చేయాలి: ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పలువురు సామాన్య ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శీర రమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశంలోనూ, రాష్ట్రంలోనూ సామాజిక పరిస్థితులు మారాలంటే ప్రజల ఆలోచనా విధానంలో, రాజకీయాల పట్ల వారి వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవినీతికి దూరంగా ఉండటం, జీరో బడ్జెట్ రాజకీయాలను ప్రోత్సహించడం, వ్యాపార ప్రయోజనాలు కలిగిన వ్యక్తులను రాజకీయాలకు దూరంగా ఉంచడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయగలమన్నారు.

వ్యాపారంలో ప్రతిదానినీ లాభనష్టాల కోణంలో చూసినట్లే, ఎన్నికలను, అధికారాన్ని కూడా వ్యాపారంగా భావించే వారు రాజకీయాల్లోకి వస్తే ప్రజా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన అన్నారు. అందుకే సామాన్య ప్రజలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు."లంచం ఇవ్వము లంచం తీసుకోము" అనే ప్రతిజ్ఞను ప్రతి పౌరుడు తీసుకోవాలని శీర రమేష్ కుమార్ కోరారు. సమాజంలో ప్రస్తుతం ఉన్న అనేక సమస్యలకు అవినీతి ప్రధాన కారణమని, ప్రజలు లంచం ఇవ్వకుండా, ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకోకుండా ఉంటే ప్రస్తుత సమాజంలో నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

సామాన్యులకు ఆమ్ ఆద్మీ పార్టీయే ఆశాకిరణంవిశాఖపట్నం జిల్లా కార్యదర్శి రామ సంతోష్ మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సమాజాన్ని మెరుగైన దిశలో నడిపించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీయే ఏకైక ఆశాకిరణమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సామాన్య ప్రజలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించడమే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యమని తెలిపారు.భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మకాయల భాస్కర్



మాట్లాడుతూ, యువతే దేశానికి భవిష్యత్తు అని, యువత రాజకీయ పరిస్థితులను నిశితంగా గమనించి, సరైన సమయంలో సరైన కారణాల కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును మార్చే శక్తి యువత చేతుల్లోనే ఉందన్నారు.

పార్టీ నాయకులు బెజ్జాపురపు గౌరీశంకర్ మాట్లాడుతూ, "సామాన్యుల జీవనశైలి మెరుగుపడాలంటే సామాన్యుల పార్టీతో మాత్రమే సాధ్యము. స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలు ప్రతిఫలించాలంటే, ఆమ్ ఆద్మీ పార్టీ పరిపాలనతోనే సాధ్యం" అని అన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన పలువురు సామాన్యులు

ఈ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పలువురు సామాన్య ప్రజలు పార్టీలో చేరారు. జూా సుధాకర రావు, వాసెట్టి భాస్కర్ రావు, సూరి చంద్రశేఖర్, ఏ. ప్రసాదరావు తదితరులు పార్టీ కండువా కప్పుకుని ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అవినీతి నిర్మూలన, పారదర్శక పాలన కోసం కలిసి పనిచేయాలని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అనంతగిరి (జిటిడబ్ల్యూఏ) బాయ్స్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి, అనంతగిరి జడ్పీటీసీ దిసరి గంగరాజు

**అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 15:**

అనంతగిరి (జిటిడబ్ల్యూఏ) బాయ్స్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలస్వామి ఆధ్వర్యంలో, మాస్టర్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి, అనంతగిరి మండల జడ్పీటీసీ సభ్యులు దిసరి గంగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు దిసరి గంగరాజు కార్యక్రమానికి చేరుకోవడంలో కొంత ఆలస్యం కావడంతో, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్ణీత సమయానికి నిర్వహించేలా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. రామ్మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలస్వామి కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

తదుపరి కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యులు దిసరి గంగరాజు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.

"మీ పరిస్థితులు మీ భవిష్యత్తును నిర్ణయించవు మీ పట్టుదల, మీ కృషి, మీ విద్యే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని చిట్టం మురళి అన్నారు. ఒక విద్యార్థి ఉన్నతంగా ఎదిగితే ఒక్క కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

అయితే ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లిదండ్రులను, గురువులను, పుట్టిన గ్రామాన్ని, మన నేలను, ఆదివాసీ సంస్కృతిని ఎప్పటికీ మర్చిపోవద్దని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా భావాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి తన పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తాను విద్యార్థిగా







ఉన్న సమయంలో హెచ్ఎంగా పనిచేసిన సూర్యారావు మాస్టర్, పాఠశాలకు సేవలందించిన మత్స్యలింగం మాస్టర్, సోమర మాస్టర్ తదితర గురువులను ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ముందే నేడు ముఖ్య అతిథిగా నిలబడి మాట్లాడటం తన జీవితంలో ఎంతో అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నానని చిట్టం మురళి భావోద్వేగంతో తెలిపారు.

అలాగే విద్యార్థి దశలో తాను పాల్గొన్న క్రీడా పోటీలు, ముఖ్యంగా క్రికెట్ ఆటకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తన సహచరులు మంగు, బుధు, సింహాద్రి, రాజు, గంగరాజు తదితర మిత్రులతో కలిసి గడిపిన పాఠశాల రోజుల జ్ఞాపకాలను పంచుకున్నారు.

మరో ముఖ్య అతిథి, ఇదే పాఠశాలలో విద్యార్థిగా చదువుకున్న అనంతగిరి మండల జడ్పీటీసీ సభ్యులు దిసరి గంగరాజు మాట్లాడుతూ, విద్యార్థి దశలో కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన రోజులను గుర్తు చేసుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలలోనే నేడు ప్రజా ప్రతినిధిగా ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

చదువు, క్రీడలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని దిసరి గంగరాజు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు జడ్పీటీసీ దిసరి గంగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశలో క్రికెట్‌లో ప్రతిభ కనబరిచిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళిని కూడా శాలువా కప్పి, బహుమతి అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థి దశలో కోకో క్రీడలో చురుకుగా పాల్గొని ప్రతిభ కనబరిచిన అతిథి జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు చంటిని కూడా ఉపాధ్యాయులు సన్మానించారు.

ముఖ్య అతిథులు విద్యార్థులకు వివిధ క్రీడా, సాంస్కృతిక, విద్యా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండాలని, క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

రాజకీయాలకు అతీతంగా విద్య, యువత, క్రీడలు, గ్రామీణాభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమం చాటి చెప్పింది. ముఖ్యంగా గిరిజన ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, క్రీడా సదుపాయాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని అతిథులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, సోమర, ధర్మ, జైరామ్ తదితరులు, జనసేన పార్టీ మండల కార్యదర్శి లక్ష్మణ్, ఆదివాసీ పరిరక్షణ మండల అధ్యక్షులు స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పలస్వామి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. రామ్మూర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చివరిగా జాతీయ జెండాను సాక్షిగా చేసుకుని విద్యార్థులు బాగా చదువుకోవడం, తల్లిదండ్రులనుగురువులను గౌరవించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం, దేశం పట్ల బాధ్యతగల పౌరులుగా ఎదగడం వంటి సంకల్పాలు చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు.

గురువుల ఆశీస్సులుడ పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలుడ ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహండ నేటి విద్యార్థుల ఉత్సాహంతో అనంతగిరి జి టీ డబ్ల్యు ఏ బాయ్స్ స్కూల్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆనందోత్సాహాలతో సాగాయి.

"దేశం మనకు ఏమిచ్చిందని అడగడం కంటేడ మన దేశానికి మనం ఏమి చేయగలమో ఆలోచిద్దాం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# విజయనగర లా కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 15 అనంతపురం అర్బన్ :**

నగరంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న విజయనగర లా కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఆలూరు రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చారి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని చాటుకున్నారు.

వేడుకల్లో భాగంగా ముందుగా కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలను విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు తదితర కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ అలరించడంతో పాటు దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

అనంతరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారిని సత్కరించారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, కళాశాలకు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కళాశాల యాజమాన్యం సూచించింది.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆలూరు రామిరెడ్డి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని











పేర్కొన్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.

న్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమాజం పట్ల మరింత బాధ్యత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా, ప్రజా ప్రతినిధులుగా వివిధ రంగాల్లో సేవలందించే అవకాశం విద్యార్థులకు ఉందని, అందువల్ల విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు.

ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చారి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా దేశ చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను కూడా తెలుసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలని సూచించారు.

వైస్ ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాలలో విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయంగా ఉన్నాయని అన్నారు.

కార్యక్రమం అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆలూరు రామిరెడ్డి, ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చారి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, అధ్యాపకుల సహకారంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# తిరంగా ర్యాలీతో ఒంటిమిట్టలో మార్మోగిన దేశభక్తి

## సాయి భారతి విద్యార్థుల భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణ






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 15:**
దేశభక్తి నినాదాలు... చేతుల్లో మువ్వన్నెల జెండాలు... దేశభక్తి గీతాలతో మార్మోగిన పురవీధులు... విద్యార్థుల కదలికలతో పండుగ వాతావరణం... ఇలా 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలో దేశభక్తి వెల్లివిరిసింది. మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించగా, సాయి భారతి ఉన్నత పాఠశాల విద్యార్థుల భారీ తిరంగా ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

పురవీధుల్లో సాగిన భారీ తిరంగా ర్యాలీ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాయి భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ ఒంటిమిట్టలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన పురవీధుల మీదుగా సాగింది.

వందలాది మంది విద్యార్థులు చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొన్నారు. "వందే మాతరం.. భారత్ మాతాకీ జై.." అంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో ఒంటిమిట్ట పురవీధులు దద్దరిల్లాయి. మువ్వన్నెల జెండాల రెపరెపలు, దేశభక్తి గీతాలు, విద్యార్థుల నినాదాలతో పట్టణంలో స్వాతంత్ర్య స్ఫూర్తి ఉప్పొంగింది.

ర్యాలీని చూసేందుకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల క్రమశిక్షణ, దేశభక్తి నినాదాలను స్థానికులు అభినందించారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలుపాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన స్వాతంత్ర్య వేడుకలకు సాయి భారతి విద్యార్థుల భారీ తిరంగా ర్యాలీ మరింత వన్నె తెచ్చింది. మువ్వన్నెల జెండాలతో కదిలిన విద్యార్థుల ర్యాలీ దేశభక్తి సందేశాన్ని ఒంటిమిట్ట పురవీధుల్లోకి తీసుకెళ్లిన ఘట్టంగా నిలిచింది.

ఈ ర్యాలీలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారామయ్య, ఉపాధ్యాయులు సురేష్, పద్మ, రాజా, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయపురి సౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు పంపిణీ







**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 15**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విజయపురి సౌత్ నందు 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనంగా నగదు బహుమతులు అందజేశారు.

కీర్తిశేషులు గుంజా నరసింహులు జ్ఞాపకార్థం వారి కుమారులు జి. రాంప్రసాద్ గారు ఏపీ సిపి డి సి ఎల్ ( ఏ ఏ సి)మరియు జి. వేణు (సర్కిల్ ఇన్‌స్పెక్టర్) రూ.20,000/- నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అలాగే, మేడికొండూరు రోశయ్య మరియు శ్రీమతి మేడికొండూరు ఆదిశేషమ్మ గార్ల జ్ఞాపకార్థం, 198586 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బత్తిన శ్రీనివాస బాబు సతీమణి మేడికొండూరు హైమావతి రూ.10,000/- నగదు బహుమతులను అందించారు.

పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు, ఆత్మీయ అతిథి హరినాథ్ బాబా విద్యార్థులను ప్రోత్సహిస్తూ రూ.5,000/- నగదు బహుమతులను అందజేశారు.

అదేవిధంగా బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ శ్రీ షేక్ చాంద్ పాషా గత సంవత్సరం సమరేజు2 పరీక్షల్లో ప్రతి తరగతిలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.9,000/- ప్రోత్సాహక బహుమతులను అందించారు. పదవ తరగతి పూర్తి చేసి ప్రస్తుతం ఇంటర్మీడియట్, బీటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయంగా రూ.30,000/-ను విరాళంగా అందించారు. ఈ బహుమతులను ఫ్లై టెక్ ఏవియేషన్ అకాడమీ చైర్మన్ కెప్టెన్ మమత మరియు కెప్టెన్ సంతోష్ విద్యార్థులకు అందజేశారు. కెప్టెన్ మమతా మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద మరియు అబ్దుల్ కలాం వంటి పుస్తకాలను చదవాలని విద్యాభివృద్ధి బాగా జరుగుతుందని విద్యార్థులతో ముచ్చటించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. జ్యోతి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం కల్పించేందుకు పూర్వ విద్యార్థులు, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని, వారి సేవలు మరువలేనివని తెలిపారు.

బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్

ప్రాజెక్టు డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు మరియు దాతలు పాఠశాల అభివృద్ధికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆత్మీయ అతిథి హరినాథ్ బాబా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తించి, వారి స్ఫూర్తితో దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్. రామ్ చందు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని అంకితభావంతో చదువుకోవాలని వారు కోరారు అనంతరం రామచంద్ర నాయక్ పాఠశాలలో జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పరస్పరం స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం పూర్వ విద్యార్థుల సేవకు అభినందనం పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం!

# స్వాతంత్ర్య వేడుకల్లో తిరంగా ర్యాలీ-ఉప్పొంగిన దేశభక్తి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 15:**
మండల పరిధిలోని మంటపంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు వంశీ నాయుడు, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు రుద్రరాజు భానుప్రకాష్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంటపంపల్లి గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు చేసిన నినాదాలతో గ్రామం మారుమోగింది. స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను స్మరిస్తూ దేశభక్తి నినాదాలు చేశారు. ఈ



సందర్భంగా అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ షరీఫ్, ప్రధానోపాధ్యాయులు యు. ఐజయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా వరుణ జపం, హోమం..

## పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.





**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ శనివారం ఉదయం ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో వరుణ జపాలు, వరుణ హోమములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నలు, ప్రజలు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వరుణ దేవుడిని ప్రార్థించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఈవో వేంద్ర త్రినాథరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతురావు, ద్వారకాతిరుమల కూటమి నాయకులు, ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# గోకవరం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్ ఐ,పవన్ కుమార్

**గోకవరం జన సముద్రం న్యూస్ ఆగస్టు 15**
గోకవరంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పోలీస్ మర్యాదలతో ఘనంగా నిర్వహించారు పోలీస్ సిబ్బంది గౌరవ వందనం మధ్య గోకవరం ఎస్సై వి ఎన్ వి పవన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి భావంతో కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను

ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ప్రతి పౌరుడు దేశ గౌరవాన్ని

ప్రతిష్ఠను మరింత పెంపొందించేలా బాధ్యతాయుతంగా




వ్యవహరించాలని ఆయన ఆకాంక్షించారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మహిళా ఎస్సై నాగమణి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 5642 మీటర్ల పర్వత శ్రేణిని అధిరోహించిన ఏలూరు రూరల్ ఎస్.ఐ వి. వెంకటేశ్వరావు







**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15**
మౌంట్ ఎల్బ్రస్‌పై 100 మీటర్ల త్రివర్ణ పతాకం ఎగురు వేసిన అరుదైన సాహస ఘనతను సాధించిన ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వి. వెంకటేశ్వరరావు తన దేశభక్తికి సాహసాన్ని జోడించి ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వెంకటేశ్వరరావు అరుదైన సాహస కార్యక్రమాన్ని చేపట్టారు.

రష్యాలోని కాకసస్ పర్వత శ్రేణుల్లో ఉన్న మౌంట్ ఎల్బ్రస్ 5,642 మీటర్లు శిఖరాన్ని అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని శిఖరాగ్రంపై రెపరెపలాడించారు.

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, సుమారు 100 మీటర్ల పొడవైన జాతీయ జెండాను శిఖరంపై ప్రదర్శించడం ద్వారా దేశభక్తిని చాటిచెప్పారు.మంచు పర్వతాన్ని అధిరోహించడం సాధారణ సాహసం కాదు. తీవ్రమైన చలి, ప్రతికూల వాతావరణం, ఎత్తు, శారీరక ఒత్తిడి వంటి ఎన్నో సవాళ్లను అధిగమించి ఈ ఘనతను సాధించారు. 78 మీటర్ల నుంచి 100 మీటర్లకు త్రివర్ణ పతాకాన్ని మరింత ఉన్నతంగా తీసుకెళ్లాలనే సంకల్పం ఆయన దేశభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. మౌంట్ ఎల్బ్రస్ శిఖరంపై భారత జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన ఆ క్షణం ప్రతి భారతీయుడి హృదయంలో గర్వాన్ని నింపే ఘట్టంగా నిలిచింది.భారతదేశ గౌరవం ఎక్కడికైనా ఎంత ఎత్తుకైనా చేరుతుంది అనే స్ఫూర్తిదాయక సందేశాన్ని ప్రపంచానికి అందించిన ఈ సాహసం దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుంది. పోలీసు శాఖలో క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల, సేవాభావం ఎంతటి లక్ష్యాన్నైనా సాధించగలవని శ్రీ వెంకటేశ్వరరావు గారి సాహసం నిరూపించింది.

తన ఈ సాహస ఘనతను దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు అంకితం చేయడం ద్వారా పోలీసు కుటుంబం పట్ల, దేశ రక్షణ పట్ల తన గౌరవాన్ని చాటుకున్నారు.ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వి. వెంకటేశ్వరరావు గారి మౌంట్ ఎల్బ్రస్ సాహస యాత్ర యువతకు దేశభక్తి, ధైర్యం, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు స్ఫూర్తినిచ్చే విజయగాథగా నిలవాలని ఉన్నత అధికారులు అభినందించినారు.

మంచు కొండలపై అడుగులు వేసింది ఒక్క వ్యక్తి కాదు. ఆ శిఖరాగ్రంపై రెపరెపలాడింది 140 కోట్ల మంది భారతీయుల గర్వం.మౌంట్ ఎల్బ్రస్‌పై త్రివర్ణ పతాకం ఎగిరిన ఆ క్షణం భారతదేశ గౌరవం ప్రపంచ శిఖరాన్ని తాకిన క్షణం ఆనందదాయకం

# జాతీయ జండా చిరిగిపోయిన పట్టించుకోని అధికారులు

## విశాఖ నగరంలోని ప్రధాన కూడలిలో జాతీయ జండా దుస్థితి



**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,ఆగస్టు16**
విశాఖ నగరంలోని స్తానిక కాన్వెంట్ జంక్షన్ వద్ద అంబేద్కర్ ప్రతిమ వద్ద గల జాతీయ జండా దుస్థితి నీ చూసి పలువురు అటువైపుగా రాక పోకలు సాగించే పలువురు ప్రయాణికులు తమ యొక్క విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు,జండా పూర్తిగా దుమ్ము ధూళితో మాసి పోయి అంచుల చివర చిరిగిపోయి ఉందని కానీ ఎవరు పట్టించుకోకుండా వొదిలిసారని తమ యొక్క విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఇప్పటి కైన సంబంధిత ప్రభుత్వ(పోర్ట్,జీవీఎంసీ) అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,,

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఆగస్టు 16,2026

## ఉత్తమ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిగా కందుల గోపాలరావు

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 15.

గుడివాడ పట్టణంలోని భీమేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తున్న కందుల గోపాలరావుకు జిల్లా ఉత్తమ కార్య నిర్వహణ అధికారిగా సేవ ప్రోత్సాహం లభించింది. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం ఆనవాయితీగా ఉంది. దీనిలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి విధి నిర్వహణలో విధిని చక్కగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్న భీమేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కందుల గోపాలరావును ఉత్తమ కార్య నిర్వహణ అధికారిగా కలెక్టర్ ఎంపిక చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల



మీదగా శనివారం సేవా ప్రోత్సాహాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 సంవత్సరాలు పాటు విధి నిర్వహణలో ఉన్నానని నన్ను గుర్తించి సేవ పథకం అందజేసిన కలెక్టర్ మంత్రి కొల్లు రవీంద్ర తన సహచర ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన ప్రోత్సాహంతో మరింతగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు

## ది గోకవర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

గోకవరం. జన సముద్రం న్యూస్ ఆగస్టు 15.

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దుర్గాబాబు ఆవిష్కరించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు దుర్గాబాబు మాట్లాడుతూ: ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సేవలందించిన స్వర్గీయ రౌతు పండు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు.

అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ

ఈ ఏడాది కూడా ప్రెస్ క్లబ్ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అలమండ శ్రీనివాసరావు మాట్లాడుతూ: ప్రెస్ క్లబ్ ఆవరణలో



ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరూ దేశ ఐక్యతను కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రెస్ క్లబ్ సభ్యులు బాతు ఆనంద్ మాట్లాడుతూ: దేశంలో ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యంతో కులమత భేదాలకు అతీతంగా ఐక్యతతో మెలగాలని పిలుపునిచ్చారు.

భారతదేశ ఖ్యాతిని మరింత పెంపొందించే విధంగా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు ఈ సందర్భంగా సభ్యులు దేశ స్వాతంత్ర్యం

కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు స్మరించుకున్నారు.

వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయ మిత్రులు ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం:





- మాచర్ల శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మనందరెడ్డి
- ఫ్లైటెక్ ఏవియేషన్ లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 15

విజయపురిసౌత్: ఎందరో త్యాగధనులు పోరాడితే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని మాచర్ల శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.శనివారం మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని ఫ్లైటెక్ ఏవియేషన్ అకాడమీ ఎండీ కెప్టెన్ మమత ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయుల త్యాగాలను గుర్తించుకోవలన్నారు. గాంధీజీ అహింసా మార్గంలో బ్రిటిష్,ఫ్రెంచ్ వారిపై స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారన్నారు.స్వాతంత్ర్య ఫలితాలు అనతికాలంలోనే ప్రపంచంలో భారత్ ను 5 వ ఆర్థిక శక్తిగా నిలబెట్టడం గర్వకారణం అన్నారు.మహిళలలు సైతం దేశ రక్షణలో భాగస్వామ్యం కావడం గర్వించదగ్గ విషయం అన్నారు.అనంతరం పేద వృద్ధ మహిళలకు చీరలు,స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్లైటెక్ ఏవియేషన్ అకాడమీ ఎండీ కెప్టెన్ మమత,చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సంతోష్ అబ్రహం,సీఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు,పైలెట్ నాని,టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి,పంగులూరి పుల్లయ్య,చిరంజీవి రెడ్డి,నేరేటి వీరాస్వామియాదవ్,గుండాలశ్రీను,బొల్లా వెంకటేశ్వర్లు, శేరెడ్డి గోపిరెడ్డి,ఎరిపల్లి వెంకటేశ్వర్లు,మైలపల్లి అప్పలరాజు,చంద్రశేఖర్,మస్తాన్,సిహెచ్ అప్పలరాజు, గంటా ధనుంజయ రావు,రాంచంద్,అన్వర్,మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## నందివాడ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు.

జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 15.

గుడివాడ నియోజకవర్గ పరిధిలోని నందివాడ మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో మండల అభివృద్ధి అధికారి మల్లేశ్వరి జాతీయ జెండా ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి ఆవిష్కరించారు. నందివాడ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన జాతీయ జెండాని ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాని ఎంఈఓ 1 శ్రీనివాస్ ఎంఈఓ 2 డేవిడ్ రత్నరాజు లు ఆవిష్కరించారు. వెన్ననపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జాతీయ జెండాని ప్రధానోపాధ్యాయులు ఎన్ వై మాధవ కుమార్ ఎగరవేశారు. ఈ సందర్భంగా చదువుల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాత వెంకట రాఘవపురం మాజీ సర్పంచ్ కాకరాల సురేష్ మరికొందరు దాతలు అందించిన



బహుమతులను సురేష్ డిసి మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి సతీష్ విద్యా కమిటీ చైర్మన్ సురేష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. తుమ్మలపల్లి మండల పరిషత్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో గంటా వారి పాలెం మండల పరిషత్ పాఠశాలకు బీసీ మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి సతీష్ మహనీయుల ఫోటోలను తన సొంత నిధులతో కొనుగోలు చేసి పాఠశాలకు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమృత బాబు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ పురం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు టిడిపి నాయకులు బాబురావు వెంకట రంగారావు సింగవరపు ప్రభాకర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు అందించిన బహుమతులను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన వారికి గ్రామ ప్రముఖుడు రోమేశ్వరరావు నాగూర్ సువారి తారక్ ప్రభాకర్ సన్యాసి రావులు అందజేశారు. పోలుకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మనీ. పమిరిష జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అన్ని గ్రామాల్లోని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..

## కొయ్యూరు పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 15

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ హాజరై జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యసమరయోధులత్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శు



భాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మొగల్తూరు ఆగష్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారి సిహెచ్ త్రిశూలపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు.

ఈకార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ పరమానందరావు పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## గుడివాడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

### జాతీయ పతాకాన్ని ఎగరవేసి పతాక వందనం చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి

- ఆర్.సి.యం. పాఠశాలలో నిర్వహించిన వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము
- మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సింహాద్రి మనోహర్‌తో కలిసి జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే
- మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించిన ఎమ్మెల్యే....
- మనమందరం స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి కారణం సమరయోధుల త్యాగాలే : ఎమ్మెల్యే రాము
- మహనీయుల ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛను ఉపయోగించుకోవాలి : ఎమ్మెల్యే రాము
- “దేశానికి మనమేమిచ్చాం“ - సీఎం చంద్రబాబు సందేశం స్ఫూర్తి : ఎమ్మెల్యే రాము
- దేశం కోసం చేసే ప్రతి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుంది : ఎమ్మెల్యే రాము
- “మన ఇల్లు - మన వీధి“ భావనతో దేశసేవ చేయాలి : ఎమ్మెల్యే రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.

ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే నిజమైన స్వాతంత్ర్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.

గుడివాడ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పలు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి పతాక వందనం చేశారు. జాతీయ గీతాలాపనలో పాల్గొని ‘భారత్ మాతాకీ జై’ అంటూ నినాదాలు చేశారు.

ముందుగా ఏలూరు రోడ్డులోని ఫాదర్ బియాంకి ఆర్‌సీఎం పాఠశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

అనంతరం గుడివాడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ సింహాద్రి మనోహర్‌తో కలిసి ఎమ్మెల్యే రాము జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

అనంతరం మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందికి ఎమ్మెల్యే రాము ప్రశంసా పత్రాలను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, చేసిన ప్రాణత్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు.

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అనేక మంది జైళ్లకు వెళ్లి, చిత్రహింసలకు గురైనా వెనకడుగు వేయకుండా పోరాటం కొనసాగించారని, వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తు చేశారు.

మహనీయుల త్యాగ ఫలితంగా మనకు లభించిన స్వేచ్ఛను వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన “దేశం మనకేమిచ్చిందో కాదు... దేశానికి మనమేమి ఇచ్చాము” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

దేశం మనకు ఏమీ ఇవ్వలేదని ఆ మాటల అర్థం కాదని, దేశం ప్రతి ఒక్కరికీ లెక్కలేనన్ని అవకాశాలు, హక్కులు, స్వేచ్ఛను అందించిందని తెలిపారు. దేశం కోసం మనం చేసే ప్రతి మంచి పని మనకే కాకుండా భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు.

దేశ భవిష్యత్తును మరింత బలంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశం అనేది కేవలం సరిహద్దులతో కూడిన విస్తారమైన భూభాగం మాత్రమే కాదని, మన సమాజం, మన ఊరు, మన వీధి, చివరకు మన ఇల్లు కూడా దేశంలో భాగమేనని అన్నారు.

“మన ఇల్లు మన వీధి” అనే భావనతో ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో బాధ్యతగా పనిచేస్తే అదే నిజమైన దేశసేవ అవుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

మన చట్టాలను మనమే రూపొందించుకోవడం, మనల్ని మనమే పాలించుకోవడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థమని అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.

ఆర్.సి.యం పాఠశాలలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో హెచ్ ఎం లు జి. జయమ్మ,మేరీ మాక్సినీ, సిస్టర్ సిసిలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు... మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డౌనూరు,చిట్టెంపాడులో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది ఆగస్టు 15**

అల్లూరి జిల్లా డౌనూరు (కొయ్యూరు) డౌనూరు ప్రాంతంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో భాగంగా డౌనూరు సెగ్మెంట్ ఎంపిటిసి బిడిజన అప్పారావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జెండా ఆవిష్కరించిన ముఖ్య ప్రాంతాలు

1) ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల,
2) డౌనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (డౌనూరు పిహెచ్సి)
3) చిట్టెంపాడు పంచాయితీ సచివాలయం
4) డౌనూరు పంచాయితీ సచివాలయం

డౌనూరు పంచాయితీ ,చిట్టెంపాడు పంచాయితీ సచివాలయం పరిధిలో

ఈ సందర్భంగా ఎంపిటిసి అప్పారావు గారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో ఎంపిటిసి అప్పారావు గారితో పాటు ప్రముఖ నాయకులు పేట్ల గాంధీ, రాజు బాబు, ఉల్లి రాంమూర్తి, వీరబాబు (రిటైర్డ్ హెచ్ ఎం) వెంకటరమణ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# వివేక ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**మొగల్తూరు ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వివేక ఇంగ్లీష్ మీడియం హైస్కూలు నందు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.00 కు పాఠశాల కరస్పాండెంట్ గీత రాంబాబు పతాక ఆవిష్కరణ చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మన దేశ ప్రగతిని అభివృద్ధి పరచడానికి పటిష్ట శక్తిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తణుకుల రామకృష్ణ, త్రినాధ్ వాడయార్, సఖినేటిపల్లి చిన్న, పాల్గొన్నారు. అనంతరం పాఠశాల నుండి మొగల్తూరు పుర వీధుల గుండా విద్యార్థుల నినాదాలతో మసీదు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తరువాత ఏర్పాటు చేసిన సభలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానము ,అనంతరం మిఠాయిలు పంపిణి చేశారు.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దాతల వితరణ

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన దాతలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఆగస్టు, 15:**

ఒంటిమిట్ట మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్ర కుమార్,టీడీపీ మండల సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు, జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి దాతలు కరుణాకర్, పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా 2026 పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు ఎన్. దీపిక.. బి. ప్రేమ్ కుమార్.. ఆర్. రాఘవి..లకు నగదు ప్రోత్సాహక బహుమతులను బొబ్బిలి రాయుడు మరియు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఇద్దరు కలిసి చెరి 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది... అదేవిధంగా పాఠశాలకు చెందిన పూర్వపు ఇంగ్లీష్ టీచర్ శ్రీమతి





ఙనసుందరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కరుణాకర్ గారు 350 మంది విద్యార్థులకు 50000 విలువ చేసే టిఫిన్ బాక్సెస్.. స్వీట్స్ పాకెట్స్.. వాటర్ బాటిల్స్ ..వితరణగా అందజేశారు....

పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు..

ప్రథమ బహుమతి ఎన్ దీపిక : 10000
ద్వితీయ బహుమతి బి ప్రేమ్ కుమార్ :6000
తృతీయ బహుమతి ఆర్ రాఘవి :4000

అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా సిడిపి ప్రత్యూష,ఎమ్మెల్ వెంకటసుబ్బయ్య,పి వెంకట్ నాయుడు

ఎన్ దీపికా కు :2116,ప్రేమ కుమార్ కు :1000 ,ఆర్ రాఘవికి :500 చెప్పున ఉపాధ్యాయులు నగదు బహుమతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీస్ ఎం ఎల్ వెంకట సుబ్బయ్య... సి డి పి ప్రత్యూష.. .ఉపాధ్యాయులు షేక్ రౌఫ్ బాష... చంద్ర శేఖర్... సూర్యప్రకాష్.వెంకటనాయుడు..ఖాజామొహిద్దిన్... సంధ తదితరులు పాల్గొన్నారు

# నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**నరసాపురం ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, వలందర రేవు వద్ద మరియు సీతారామపురంలోని లేస్ ఫ్యాక్టరీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అలాగే వికసిత్ భారత్2047 లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర 2047" విజన్‌తో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల ద్వారా స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ, భావితరాలకు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను అందించడమే స్వర్ణాంధ్ర2047 లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విశేష సేవలు డా. ఎ. ప్రవీణ్ కుమార్ కు 'ఉత్తమ డాక్టర్' అవార్డు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

వైద్య రంగంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న ద్వారకాతిరుమల పిహెచ్సి ప్రముఖ వైద్యులు డా. ఎ. ప్రవీణ్ కుమార్ విద్యా అర్హత ఎంబీబీఎస్ పిజిడిఎఫ్ఎం సిఎంసి వెల్లూర్ తమిళనాడు డయాబెటాలజిస్ట్ , క్లినికల్ కార్డియాలజీలో ఫెలోషిప్, హెచ్ఐవి మెడిసిన్‌లో ఫెలోషిప్ సిఎంసి వెల్లూర్. ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'ఉత్తమ డాక్టర్' అవార్డును ప్రకటించింది.ఏలూరు జిల్లా పరిధిలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ, రోగుల ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందుకు ప్రభుత్వం ఈ గుర్తింపునిచ్చింది.అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. ."ఈ సర్టిఫికేట్ నా పేరిట ఉన్నా, దీన్ని నా అద్భుతమైన బృందం, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, మీడియా మిత్రులు మరియు మాపై ఎంతో నమ్మకంతో ఉన్న రోగుల తరపున స్వీకరిస్తున్నాను. మా సిబ్బంది ఐకమత్యం, మీ అందరి సహకారం లేకపోతే ఈ గుర్తింపు సాధ్యం అయ్యేది కాదు" అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రభుత్వ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

డా. ప్రవీణ్‌కుమార్ ఈ ఘనత సాధించడంపై పలువురు ప్రముఖులు, వైద్య వర్గాలు, స్థానికులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు

# నకిలీ ధ్రువపత్రాలతో పొలం రిజిస్ట్రేషన్ కు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

## నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు



**మొగల్తూరు ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం డిప్యూటీ తహాసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ సంతకంతో నకిలీ పత్రాలు తయారుచేసి భూమి రిజిస్ట్రేషన్ కు వినియోగించిన ఆరోపణలపై నమోదైన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు శనివారం విలేకరులకు తెలిపారు.

ఆయన కథనం ప్రకారం మొగల్తూరు మండల తహాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహాసిల్దార్ దువ్వూరి సుగుణ సుంద్య సంతకాన్ని ఫోర్జరీ చేసి మొగల్తూరు రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన మొగల్తూరు గ్రామానికి చెందిన జంపా వెంకట నాగ శివ ఆంజనేయులు, జంప శ్రీనివాస్, కన్నయ్య గూడెం నకు చెందిన కడలి నాగేంద్ర కుమార్ అలియాస్ చైనా నాగేంద్ర, ముత్యాలపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న బస్వామి రాజకుమార్ అనే నలుగురిని అరెస్టు చేశామని కోర్టుకు పంపనున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఈ కేసులో నేరానికి వినియోగించిన ఒక కంప్యూటర్ సిపియు పరికరం మానిటర్ పరికరమును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. న్యాయపరమైన చర్యలు నిమిత్తం కోర్టు ముందు హాజరు పరచామని ఆయన తెలిపారు. తప్పుడు పద్ధతిలో ప్రభుత్వ ధూపత్రాలను పొందడం వాటిని భూ లావాదేవీలకు వినియోగించడం తీవ్రమైన నేరమని సిఐ తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# విధి నిర్వహణలో విశిష్ట సేవలు

## నరసాపురం డీఎస్పీకి ప్రశంసా పత్రం ప్రదానం

**భీమవరం ఆగస్టు 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభాపాటవాలు కనబరిచిన నరసాపురం డీఎస్పీ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు



# సాధన మహిళా మండలి ఆధ్వర్యంలో

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 15/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక పురుషోత్తపట్నం సాధన మహిళా మండలి ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అధ్యక్షురాలు పి. సుజ్ఞాన కుమారి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఆశ్రమ పిల్లల జాతీయ గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అతిథులు గాంధీజీ, డా. బి.ఆర్. అంబేద్కర్, మదర్ థెరిస్సా చిత్రపటాలకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి పురుషోత్తపట్నం అధ్యక్షులు మండ రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. సాధన మహిళా మండలి చేపడుతున్న సామాజిక, సేవా కార్యక్రమాల వల్ల గ్రామానికి మంచి గుర్తింపు వచ్చిందని ఆయన కొనియాడారు.

స్థానిక పెద్దలు వెలిచేటి సిరి, యువ నాయకులు చెరుకూరి మణి మోహన్ మాట్లాడుతూ అనాథలు, వృద్ధులకు ఉచిత భోజన వసతులు కల్పిస్తూ ఆశ్రమం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి, వృద్ధులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చెరుకూరి వీర్రాజు, సీతానగరం ప్రెస్ క్లబ్ చైర్మన్ పసలపూడి రత్న రాజు, గ్రామీణ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఆగస్టు 16,2026

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రూ.40 వేల ప్రతిభ పురస్కారాలు, రూ.10 వేల విలువ గల నోట్‌బుక్స్ పంపిణీ

తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 15/ జనసముద్రం న్యూస్ :

స్థానిక వెదుళ్ళపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ బొల్లి మునియ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ప్లస్) నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ రావిపాటి హేమంత్ కుమార్ మేనల్లుడు, అమెరికాలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న పసుమర్తి వెంకట సునీల్ కుమార్ సహకారంతో విద్యార్థులకు నగదు పురస్కారాలు మరియు నోట్‌బుక్స్ అందజేశారు. ఇంటర్మీడియట్ స్టేట్ 2వ ర్యాంకర్ గా నిలిచిన గంగుల విజయలక్ష్మికి 20వేల నగదు బహుమతిని, అలాగే పదో తరగతి బాలుర విభాగం టాపర్ గా నిలిచిన యశ్వంత్‌కు 20 వేల నగదు బహుమతిని, వీటితో పాటు ఎలిమెంటరీ, హైస్కూల్ మరియు కాలేజీ విద్యార్థులందరికీ 10 వేల విలువైన నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు.



విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన దాత పసుమర్తి వెంకట సునీల్ కుమార్, రావిపాటి హేమంత్ కుమార్ హెచ్.ఎమ్ ఎన్.వి.వి. సత్యనారాయణ మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లను సత్కరించిన టిడిపి నాయకులు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 15:

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన సేవా పథకాన్ని అందుకున్న ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు ను ఒంటిమిట్ట టిడిపి నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు.విశిష్ట సేవలందించిన పోలీస్ ఒంటిమిట్ట ఇన్స్పెక్టర్ సేవా పతకానీ అందచేసిన రాష్ట్రరోడ్లుభవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి జిల్లాలో పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకాలను వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి అందచేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో పతకాలను అందచేసి పతక గ్రహీతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి , జిల్లా ఎస్.పి షెల్కె నచికేత్ విశ్వనాథ్ లు పతక గ్రహీతలను అభినందించారు.

సేవా పతకాలు అందుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సేవా పథకం అందుకున్నారు..

దాదాపు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గణతంత్ర దినోత్సవం మరియు స్వాతంత్ర దినోత్సవం సందర్భాల్లో పదికి పైగా(10) సేవా ప్రశంస పత్రాలు అందుకున్నారు..

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు. ఇందులో పాల్గొన్నవారు మండల టిడిపి సీనియర్ నాయకులు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జి, ప్రతాపరెడ్డి, బాలకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 15

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.



అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి అమూల్యమైన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి త్యాగాలు వృథా కాకుండా దేశ పౌరులుగా మన హక్కులతో పాటు బాధ్యతలను కూడా సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు.ప్రతి ఒక్కరు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెంది, దృఢంగా, శక్తివంతంగా మారుతుందని ఆమె సూచించారు.విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు15 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా 2,00,000 రూపాయలు సమకూరింది. శనివారం ఉంగుటూరు వాస్తవ్యులు కొమ్ముల రామకృష్ణారావు కుటుంబ సభ్యులు రూ.1,00,000/- విరాళాన్ని మరొక భక్తుడు తణుకు వాస్తవ్యులు జె రాజేష్ దంపతులు 1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.

మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, పంచాయితి కార్యాలయాల్లో ఈ వేడుకలను చేపట్టారు. జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, తహసీల్దార్ బి.లోకరాజు, ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అలాగే సాయి విద్యానికేతన్, ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో ఈ వేడుకలను చేపట్టారు. శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ ఈడె మోహన్, డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, చైర్మన్ శింగంశెట్టి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసి తీవ్ర నిరసనకు సన్నాహాలు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 15

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసి తీవ్ర స్థాయిలో ధర్నా, నిరసనలు చేపట్టేందుకు గిరిజన ప్రజలు సన్నాహాలు చేస్తున్నట్లు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు.కొయ్యూరు మండలం 5వ షెడ్యూల్ భూభాగం అయినప్పటికీ, 1/70 చట్టానికి విరుద్ధంగా ఇటీవల ఆడాకుల, మంప పంచాయతీలకు చెందిన గిరిజనేతరుల పేర్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు అయ్యాయని వారు ఆరోపించారు. గిరిజనేతరుల పేర్లను వెబ్‌ల్యాండ్ నుంచి పూర్తిగా తొలగించే వరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఒకవైపు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పాడేరులో నిర్వహించిన 1/70 చట్ట పరిరక్షణ ర్యాలీలో గిరిజన ప్రజలు, గిరిజన సంఘాల సమక్షంలో ఈ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అదే 1/70 చట్టానికి తూట్లు



పొడిచే విధంగా చాపకింద నీరులా గిరిజనేతరుల పేర్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, రత్నంపేట గ్రామంలో కూడా గిరిజనేతరులు 1/70 చట్టానికి వ్యతిరేకంగా పక్కా గృహాలు నిర్మిస్తున్నారని గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక గిరిజనుడు చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు తహశీల్దార్ ద్వారా అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా గిరిజనేతరులు గృహ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని కచ్చితంగా పరిరక్షిస్తూ, చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలు, భూ లావాదేవీలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 1/70 చట్టం పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతామని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. అల్లూరి జిల్లా నలుమూలల నుంచి గిరిజన ప్రజలను సమీకరించి భారీ ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించే దిశగా చర్చలు జరుపుతున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో జేఏసీ ఉపాధ్యక్షుడు కొర్రా తిరుపతి, గిరిజనులు బూరుగు వెంకటరావు, పాటి చంద్రశేఖర్, సంకురమ్మ, రామకృష్ణ, అబ్బాయిరెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## :శ్రీ సుదర్శన వెయ్యి కాళ్ళ మండప ఆరంభానికి భక్త నీరాజనం... శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ సుదర్శన వెయ్యి కాళ్ళ మండపం (సహస్ర స్తంభ మండపం ) శనివారం అంగరంగ వైభవోపేతంగా ఆరంభమైంది. మేఘా ఇంజినీరింగ్‌అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య తులా లగ్నంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మండప ప్రవేశం చేశారు. అంతకు ముందు అష్టోత్తర శత కలశాభిషేక మహోత్సవం, శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆస్థానం, పండిత మర్యాద, మహా నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. మండప ప్రారంభం అనంతరం తొలుత విశేష శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు, డోకిపర్రు గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించి తరించారు.

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పురిటిపాటి దంపతులు



సుందరంగానిర్మించిన వెయ్యికాళ్ల మండపాన్ని భక్తకోటి వీక్షించేందుకు పోటీ పడ్డారు. దాదాపు 35వేల మంది భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు.

ఈ మండపం భక్తులందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ మండపంలో శ్రీవారి నిత్య, పక్ష పూజలు నిర్వహించనున్నారు. వెయ్యికాళ్ల మండపంలో జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటే సకల దేవతల ఆశీర్వచనం లభిస్తుందని వేద పండితులు వివరించారు.

ఈ మండపంలో శ్రీ మహా విష్ణువు 24అవతారాలు, మహాలక్ష్మీ అమ్మవారి 24అవతారాలు, అష్ట దిక్పాలకులు, నవగ్రహాలు శిల్పకళల రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాయి. శ్రీ వారి ఆలయం తూర్పు భాగంలో ఉన్నదని తెలిపేలా శ్రీదేవి, భూదేవి సమేతంగా శేష పాన్పుపై శ్రీ మహా విష్ణువు పవళించిన విధముగా విగ్రహ రూపములో భక్తులకు దర్శనం ఇస్తారు. శ్రీవారిని దర్శించుకునే భక్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఆలయ దక్షిణ, ఉత్తర భాగంలో గరుత్మంతుడిని ప్రతిష్ఠించారు. భక్తులకు నేను రక్షగా ఉంటానని దాసాంజనేయ స్వామి శ్రీ వారిని దర్శించుకుని వెళ్లే భక్తులకు అభయమిస్తున్నట్లుగా నిలువెత్తు విగ్రహాన్ని ఆలయ ధర్మకర్తలు ప్రతిష్టించారు. అదే విధంగా ఆలయ ఆగ్నేయ భాగంలో అఖండ జ్యోతి మండపానికి అభిముఖంగా సహస్ర దీపాలంకరణ సేవా మండపం, అద్దాల మండపం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తకోటి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు, ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, పురిటిపాటి వేంకట మానస్, పురిటిపాటి వేంకట ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్స్ నెల్లూరు జిల్లాలో రెండు విడతల్లో 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి

శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని మెప్మా మహిళలకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి కానుక అందించింది. గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్ బండ్లను పంపిణీ చేశారు. ఎగ్ కార్ట్స్ అందుకున్న మహిళలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన “ఒక కుటుంబంఒక వ్యాపారవేత్త” లక్ష్యంలో భాగంగా మెప్మానేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ( ఎం ఇ సి సి ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎగ్ కార్ట్ అనేది కేవలం ఒక బండి పంపిణీ కార్యక్రమం కాదని, ఒక మహిళ చేతిలో ఉపాధి సాధనం పెట్టి ఒక కుటుంబానికి ఆదాయ మార్గం చూపించే కార్యక్రమమని పేర్కొన్నారు.ఒక్కో ఎస్ హెచ్ జి మహిళకు సుమారు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారంగా ప్రారంభించి, కష్టపడి పనిచేస్తే ప్రతిరోజూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.

మహిళ చేతిలో సంపాదన ఉంటే కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుంది. అందుకే మహిళా సాధికారతే కుటుంబ సాధికారత” అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది మహిళలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో తొలి విడతలో ఏడు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయగా, రెండో విడతలో భాగంగా శనివారం 40 మందికి అందించినట్లు తెలిపారు. రెండు విడతల్లో కలిపి జిల్లాలో మొత్తం 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

నెల్లూరు నగరానికి చెందిన 20 మంది మహిళలకు ఈ రోజు ఎగ్ కార్ట్స్ అందించడం జరిగిందన్నారు.

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా స్వావలంబన కలిగిన శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఎస్ హెచ్ జి మహిళలకు ఇప్పటికే పొదుపు, ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ వంటి అంశాల్లో అనుభవం ఉందని, ఇప్పుడు ఆ అనుభవానికి వ్యాపార నైపుణ్యాన్ని జోడిస్తున్నామని చెప్పారు.ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి అనే ఆలోచనను దాటి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహిళలకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినట్లే ప్రతి కుటుంబం, ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి, సంపద సృష్టికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి వారికి మార్కెట్, బ్యాంకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.మహిళలకు పంపిణీ చేసిన ఎగ్ కార్ట్‌ను కేవలం ప్రభుత్వ కానుకగా భావించవద్దని మంత్రి సూచించారు.మీ చేతిలోకి వచ్చిన ఎగ్ కార్ట్ మీ కుటుంబ భవిష్యత్తుకు పెట్టుబడి. దీన్ని సద్వినియోగం చేసుకుని మీ ఆదాయాన్ని పెంచుకోవాలి. మీ పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు అండగా నిలవాలి” అని మహిళలకు సూచించారు.ఈ రోజు ఎగ్ కార్ట్‌తో ప్రారంభించిన ప్రయాణం రేపు సొంత దుకాణం, సొంత వ్యాపారంగా ఎదగాలని, భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం మీకు చేయూత ఇస్తుంది మీరు మీ కష్టంతో విజయాన్ని సాధించాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

ఎం ఈపీఎంఏ, ఎం ఇ సి సి, ఎస్ సి హెచ్ సి మహిళలు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతమై, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా విస్తరించగలదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# త్యాగధనుల త్యాగాలపై నవ భారత పునాదులు..!

**- మాచర్ల నియోజకవర్గంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు..**
**-మువ్వన్నెల జెండాని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి**





**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 15;** త్యాగధనుల త్యాగాలపై నవ భారతం పునాదులు వేసుకుని పురోగమిస్తోందని శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్లాఘించారు.

నియోజవర్గం వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని ఫ్లైటెక్ ఎవియేషన్ అకాడమి నందు, తరువాత మాచర్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి, తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమన ముఖ్య అతిధిగా హాజరై.., మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వందేమాతరం.., భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలతో దేశ భక్తి ఫరిడవిల్లింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో భారతదేశం ప్రపంచ స్థాయిలో అన్నీరంగాల్లో పోటీ పడుతోందని చెప్పారు. ఏపీని అగ్రపదంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు చేస్తున్న కృషి ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు, అకాడమి కెప్టెన్ మమత, స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# రీనా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎర్రగొండపాలెం ఆగస్టు 15 (జన సముద్రం న్యూస్)**
ఎర్రగొండపాలెంలోని రీనా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దూదేకుల కాశిం పీరా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రవికిరణ్, స్రవంతి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.
కళాశాల కార్యదర్శి శ్రావణి మాట్లాడుతూ జాతీయ పర్వదినాల వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, బాధ్యత, సేవాభావాన్నిపెంపొందించేందుకుదోహదపడతాయని అన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
వేడుకలతో కళాశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలు, విద్యార్థుల ఉత్సాహంతో సందడిగా మారింది. కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి, ఉపాధ్యాయులు రవికిరణ్, స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురు వేసిన చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి

**- తల్లికి వందనం అందని పేద విద్యార్థులకు నగదు బహుమతి అందించారు**
**- విద్యార్థుల అందరికీ విద్యా సామాగ్రి అందించారు**
**- పేద విద్యార్థులకు నూతన యూనిఫామ్ అందించారు**



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 15**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 హెచ్ డబ్ల్యు హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ జెండా ఎగురవేసిన చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి జే రెడ్డయ్య మండల విద్యాశాఖ ఆఫీసు బృందం చంగయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య, మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిపోగు పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు
విద్యార్థులు భక్తి గీతాలు జెండా వందనం గీతాలు జాతీయ గీతం అనంతరం విద్యార్థులకు పేద విద్యార్థులకు నగదు బహుమతిని తల్లికి వందనం అందని పేద విద్యార్థులకు నగదు బహుమతిని అందించారు పేద విద్యార్థులకు నూతన యూనిఫామ్ 18 జతలు అందించారు పాఠశాల లోని విద్యార్థులు అందరికీ నోటు పుస్తకాలు పెన్నులు అందించారు కొందరికి నూతన పలకలు అందించారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు విద్యాసామాగ్రి నిమిత్తం విద్యార్థుల కొరకు దాదాపు 16 సంవత్సరాలగా ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు విద్యాసామాగ్రికి అందజేస్తూ విద్యార్థుల నమోదుకు కృషి చేస్తూ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలను ఎన్ జి ఓ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం రిజిస్టర్ నెంబర్ 165 /11 ప్రపంచవ్యాప్తంగా వస్తున్న దాతలకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిచయం చేస్తూ పాఠశాల బలోపేతానికి విద్యార్థులు ఉత్సాహముతో ఇష్టముతో చదువుకొనుటకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయల ఖర్చు చేస్తూ విద్యాసామగ్రిని అందిస్తూ ప్రతి సంవత్సరం స్వతంత్ర దినోత్సవం రోజున మరియు సంపూర్ణ స్వతంత్రం జనవరి 26న ప్రతి విద్యార్థికి మరియు జండా వందనం తిలకించుటకు వచ్చిన తిలకించుటకు వచ్చిన ప్రజలకు లడ్డు ముద్దలను కారాల పొట్లాలను అందిస్తూ విద్యార్థులకు విద్య సామాగ్రిని అందిస్తూ దేశానికే ఒక గుర్తింపుగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి సైతం ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారని జిల్లా కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామిని గొప్పగా మనసుతో అభిమానించి కృతజ్ఞతలు తెలిపారని పత్రికా రంగానికి ఒక ప్రకటనలో తెలిపారు

# కీసరలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
కీసరలో 80వ స్వాతంత్ర్య దినోత్సవశీ సందర్భంగా కీసర డివిజన్ పరిధిలోని సర్కిల్ ఆఫీస్,గ్రంధాలయం,మరియు పలు కాలనీలలో కీసర డివిజన్ 1అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డీ జాతీయ జెండాను ఎగురవేశారు.
మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ.. అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ముఖ్య అతిధులు, మరియు గ్రామంలో ఉన్న పలువురు పెద్దలు నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

## జె యంజె వృద్ధాశ్రమంలో దుర్గి పాస్టర్స్ ఫెలోషిప్ తరపున ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనసముద్రంన్యూస్, దుర్గి. ఆగస్టు 15;**
మండల కేంద్రమైన దుర్గి లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దుర్గి మండల గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఏ జానయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దుర్గి లో ఉన్న జెయంజె వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి ప్రభు కుమార్, ట్రెజరరీ కె సురేష్ , జాయింట్ సెక్రెటరీ వెంకట్రావు, ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణంతో ఉత్తమ జీవన ప్రమాణాలు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 15:**
మహిళా సాధికారితకు స్త్రీ శక్తి పథకాల్లో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలందరికీ ఉత్తమ జీవన ప్రమాణాలను పెంచిందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా స్థానిక మహిళా సంఘాలు, కూటమి పార్టీల మహిళ నేతల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మొదటి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా బస్సులో మహిళలను ఆప్యాయంగా పలకరించి, ఉచిత ప్రయాణానికి సంబంధించిన టికెట్లను వారి అందించారు. బస్టాండ్ నుంచి రాయవరం జంక్షన్ వరకు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే.., సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాలను తీసుకొచ్చిందని వివరించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, డ్వాకా రుణాలు,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చేందుకు ప్రత్యేక బ్యాంకు రుణాలు వంటివి ఎన్నో ప్రభుత్వం అందజేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులి పాతబాలారం గ్రామంలో



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 15**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం పాతబాలారం ఎంపీపీఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేసి నిర్మించిన స్వాతంత్ర్య పునాదులపై నేటి యువత, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వక్తలు సూచించారు. దేశ నాయకుల స్ఫూర్తిదాయకమైన మార్గంలో పయనిస్తూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గాదిరాజు నాగ వెంకట సత్యవతి, వైస్ చైర్మన్ గాదిరాజు రమణ, మాజీ సర్పంచ్ అప్పన అప్పలనరస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,
పీఆర్టీయూ మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు, టీడీపీ యువత నాయకులు బంటు లక్ష్మణ్, వైఎస్ఆర్ యువత నాయకులు ఎన్. రవికుమార్, బి. చిట్టిబాబు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎమ్మెల్యే జూలకంటి తోనే సాధ్యం: మాచర్ల మంఢల క్లస్టర్ ఇంఛార్జ్ రామిశెట్టి సైదారావు



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 15**
విజయపురిసౌత్: మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోనే సాధ్యమని మాచర్ల మంఢల క్లస్టర్ ఇంఛార్జ్ రామిశెట్టి సైదారావు అన్నారు.మాచర్ల మండలం లచ్చంబాయి తండాలో శనివారం జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల కూటమి పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని స్థానికులకు వివరించారు.
అనంతరం క్లస్టర్ ఇంచార్జ్ సైదారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గం లో అన్ని గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ సింగారెడ్డి సుధాకర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జి రాంసింగ్ నాయక్ బొమ్ము రంగయ్య, కోటయ్య, బొమ్మ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న దేవస్థాన నిర్వహణపై క్రిష్ణారెడ్డి ఆరా..






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.**
మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్వహణపై మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆరా తీశారు. లడ్డూ కౌంటర్ వద్దకు వెళ్లి...ఆశక్తిగా ప్రసాదాలను కొనుగోలు చేశారు. స్వామివారి లడ్డూతో పాటు మిగిలిన ప్రసాదాలపై భక్తులనుఅడిగి తెలుసుకున్నారు.
అలాగే అన్నసమారాధనలో అన్న ప్రసాదాలను వడ్డిస్తూ...ఆలయంలో ఏర్పాట్లు, అన్న ప్రసాదాలపై ఆరా తీశారు. అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, వసతులపై భక్తులు ఎంతో సంతప్తికరంగా సమాధానం ఇచ్చారు. మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు, ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, పురిటిపాటి వేంకట మానస్, పురిటిపాటి వేంకట ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి ఉత్తమ పురస్కారం పిఆర్వో వినోద్ కుమార్, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ కాలేషాకు పురస్కారాలు అందజేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగస్టు 15 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జిల్లా సమాచార పౌర సంబంధ శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి వేణుగోపాల్ రెడ్డికి కు 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రశంసా పత్రం అందచేశారు. అలాగే సమాచార శాఖ లో పిఆర్ఓగా పనిచేస్తున్న పి వినోద్ కుమార్, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న షేక్ కాలేషా కూడా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## కాదేదీ ఖరీదుకు అనర్హం... ప్రతి వస్తువుకు స్వచ్ఛ రధంలో ఖరీదు...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.**
ఏ వస్తువు కూడా కాదేదీ ఖరీదుకు అనర్హమని...స్వచ్ఛ రధంలో ప్రతి వస్తువును కొనుగోలు చేస్తున్నామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. ఈ విషయమై గుడ్లవల్లేరు గ్రామ పంచాయితి కార్యాలయంలో ఆయన శనివారం నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ ఇమ్రాన్ మాట్లాడారు. పాత చెప్పులు, ఖాళీ కొబ్బరి బొండాలను ఎక్కడ పడితే అక్కడ పారేయవద్దన్నారు. వాటిని కూడా స్వచ్ఛ రధంలో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## ముటుకూరు జడ్పీ హైస్కూల్ లో ఘనంగా జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం, ఆగష్టు 15;**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య,స్కూల్ హెచ్ఎంశ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో విద్యుద్దీపాలంకరణతో వెయ్యికాళ్ళ మండపం.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రమణ్యం. ఆగస్టు.15.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో మేఘాఇంజినీరింగ్అండ్ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌లిమిటెడ్(మెయిల్) అధినేతలు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు నిర్మించిన శ్రీ సుదర్శన వెయ్యికాళ్ల మండపం విద్యుద్దీపాలంకరణతో శోభిల్లుతోంది. స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న భక్తులను ఈ దీపాలంకరణ ఆకర్షిస్తోంది.

## సచివాలయ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.**



తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన మండలంలోని గ్రామ కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయి ఉత్తమ పురస్కారాలను శనివారం అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డెప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్.అంజనాదేవి, ఎంఈఓ జి.గోపాలరావు, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తదితరులు అభినందించారు.

## సచివాలయ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.**

తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన మండలంలోని గ్రామ కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయి ఉత్తమపురస్కారాలను శనివారం అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డెప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్.అంజనాదేవి, ఎంఈఓ జి.గోపాలరావు, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తదితరులు అభినందించారు.

## యర్రబాలెం ఎంపీపీ పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 15;**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల ఎంపీపీ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ ఆవిష్కరించారు. భరతమాత ఫోటోకు కొబ్బరి కాయ కొట్టిన అనంతరం స్వీట్లు పంచారు. జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గంధం మల్లయ్య (జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షులు), అలవాల రామారావు, ఆవుల వెంకట కృష్ణారావు, రాయంకుల నాగేశ్వరరావు, కామినేని చిన్న సైదయ్య పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్కూల్ హెచ్ఎం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక స్వాలంబన



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.15.**

మహిళలకు ఆర్థిక స్వావలంబన కొరకు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా కుట్టు శిక్షణ పొందాలని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు అన్నారు. మండలంలోని డోకిపర్రులో మెయిల్ తరఫున నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు, ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, పురిటిపాటి వేంకట మానస్, పురిటిపాటి వేంకట ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన దేవమాత(మరియా మాతా )మోక్ష రోహన ఉత్సవాలు

**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం, విశాఖపట్నం,ఆగస్టు16,**

గత 14రోజులుగా జరుగుతున్న దేవమాత మోక్ష రోహన ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి,, ప్రధాన ఉత్సవం ఆగస్టు 15వ తారీఖున ఉదయం బిషప్ ఉడుముల బాల శౌరి గారి ఆధ్వర్యంలో దివ్య పూజబలి లో జ్ఞానాపుర పుర ప్రజలు మతలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు,,అనంతరం జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు,,బిషప్ ఉడుముల బాలశౌరి గారు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు,అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్(కవాతు) ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది,,అనంతరం జ్ఞానపురంలోని కొందరు ఔత్సాహికులు(దేశభక్తులు) జ్ఞానపురంలోని



పలుప్రాంతాల్లో జాతీయ పతాకాన్నీ ఎగురవేశారు,, సాయంత్రం జరిగిన ప్రదక్షిణ లో జ్ఞానా పురం ప్రజలు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు,, స్లీవ గుర్తు వద్ద పెద్ద తేరూ లో ఉన్న దేవమాతకు భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు, బాణాసంచా ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది, ఈ ఉత్సవాల్లో గురువులు, కన్య స్త్రీలు,జ్ఞానాపుర ప్రజలు,రాజకీయ పార్టీల కతీతంగా వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, పి పి సి నాయకులు,పాల్గొన్నారు,మరియా మాతా మోక్ష రోహన ఉత్సవాల్లో భాగంగా ఇంతకు ముందు పండగ ముందు 3రోజులు వినోద కార్యక్రమాలు జరిగేవి అని కానీ ఇప్పుడు కొంత కాలంగా వినోద కార్యక్రమాలను ప్రదర్శించడం లేదని రాబోయే పండగ ఉత్సవాల్లో నైనా వినోద కార్యక్రమాలు ప్రదర్శించడానికి అవకాశం కల్పించాలనీ కొంతమంది ప్రజలు తమ యొక్క అశాభావనీ వ్యక్తం చేశారు,,

## భారతీయ జనతా పార్టీలో చేరిన పలువురు
## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్.



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 15,**

భారతీయ జనతా పార్టీ ఎంతో క్రమశిక్షణ విధేయతకు మారుపేరు అని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ అన్నారు కొయ్యలగూడెం లోని మండల పార్టీ అధ్యక్షులు గోలిశెట్టి వాసు అధ్యక్షతన సుమారు పదిమంది భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలతో ఆహ్వానం పలికి స్వాగతించారు ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు నూతనంగా పార్టీలో జాయిన్ అయిన వారు తెలియజేశారు పార్టీలో జాయిన్ అయిన వారిలో

1. మల్లవరపు సత్యనారాయణ
2. పసివేదన విజయలక్ష్మి
3. మల్లవరపు పద్మా
4. స్వామి మధుసూదన్ రావు
5. రాజస్థాన్ గంగారాం
6. మల్లవరపు వెంకటేష్
7. మజ్జి సూరిబాబు

తదితరులు పార్టీలో జాయిన్ అయిన వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరవరపు నివాస్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిటికెన రమేష్ తో పాటుగా రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం

**-జెండా ఎగరేయడంలోనూ నిర్లక్ష్యమా? సర్పంచ్ తీరుపై ఆగ్రహం.**
**-గ్రామపంచాయతీలో తలకిందులుగా జాతీయ పతాకం ఎగురవేత.**
**-గ్రామ సర్పంచ్ నకరికంటి రాములు పై స్థానికుల ఆగ్రహం.**
**-అధికారుల విచారణకు డిమాండ్**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 15: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కామేపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కామేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగరేసి,దేశ ప్రతిష్టతను అవమానపరిచిన ఘటన



వివాదాస్పదంగా మారింది.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ నకరికంటి రాములు ఆధ్వర్యంలోజాతీయపతాకాన్నిఉల్టాగా ఎగురవేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.జాతీయ పతాకానికి సంబంధించిన నిబంధనలు పాటించకుండా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేశ స్వాతంత్ర్యాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజున జాతీయ పతాకం విషయంలో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,వాస్తవాలను పరిశీలించి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనే జాతీయ పతాకానికి అవమానం జరిగిందన్న ఆరోపణలు రావడం పట్ల అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, ఆగస్టు 15 :-**

మండల కేంద్రంలోని ముష్టికుంట గ్రామ పంచాయతీలో మనదేశ 80 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మన గ్రామ సర్పంచ్ అయిన పిల్లలమర్రి నాగేశ్వరరావు జండా ఆవిష్కరణ చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతయ్య, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి గ్రామం ప్రజలు గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పురస్కార గ్రహీత యువకవి కొమ్ము రవి ని గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించినరు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఇటీవల రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో ముష్టికుంట్ల గ్రామానికి చెందిన యువ కవి కొమ్ము రవిని గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మన ప్రాంతానికి చెందిన కవి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు. వారి కలం నుండి జాలువారిన సాహిత్యం సమాజ చైతన్యానికి ఎంతో తోడ్పడిందని, రాబోయే తరాల కవులకు వారు ఒక గొప్ప మార్గదర్శి అని ప్రశంసించారు. అనంతరం సర్పంచ్ 5000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, ఉప సర్పంచ్ అమిరేసి సీతయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, మైనార్టీ అధ్యక్షులు షాజహాన్, జానిమియా, ముస్తఫా, మహిళా అధ్యక్షురాలు ప్రమీల, నాగలక్ష్మి, వార్డ్ మెంబర్స్ పిల్లలమర్రి సీతా మహాలక్ష్మి, చాంద్ పాషా, నవీన్ యాదవ్, మాజీ సర్పంచ్లు కొంగర వెంకటనారాయణ, కొమ్ము శంకర్, హసన్, కొట్ట వినయ్, నరేంద్ర, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## MRO కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు ఘోర పరాభవం..

**- గణతంత్ర వేడుకల్లో ప్రోటోకాల్ లొసుగులు.. జర్నలిస్టుల తీవ్ర అసంతృప్తి..**
**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేలాద్రికి దక్కని గౌరవం.. కనీస సీటింగ్ లేక వెనుతిరిగిన పాత్రికేయులు...**
**- మీడియాకు ఇచ్చే గౌరవం ఇదేనా? ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, ఆగస్టు 15 :-**

మండల కేంద్రం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, స్థానిక జర్నలిస్టులకు తగిన గౌరవం మరియు ప్రోటోకాల్ కల్పించకపోవడంపై పాత్రికేయ వర్గాల్లో తీవ్ర నిరసన, ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా పట్ల అధికారులు వ్యవహరించిన తీరుపై జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ దేగల వేలాద్రి ని కార్యక్రమంలో భాగంగా కొబ్బరికాయకొట్టేందుకుకూడా ఆహ్వానించకపోవడం



నిర్వాహకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికే కనీస గౌరవం దక్కకపోవడం పట్ల జర్నలిస్టు లోకం ఆవేదన వ్యక్తం చేస్తోంది. కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు, ఇతర ఆహ్వానితులకు కనీస సీటింగ్ వసతి కల్పించలేదు. పరిమిత సంఖ్యలోనే కుర్చీలు వేయడంతో, వేడుకలకు వచ్చిన పలువురు విలేకరులు నిలబడలేక, అవమాన భారంతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారిక వేడుకల నిర్వహణలో సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళిక, ప్రోటోకాల్ జాబితా మరియు సీటింగ్ ఏర్పాట్లలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

“జర్నలిస్టులకు జరిగిన ఈ అవమానం కేవలం ఒక వ్యక్తికి జరిగింది కాదు. మొత్తం మీడియా రంగానికి జరిగాయి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మీడియాకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం విచారకరం.“ స్థానిక ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

అధికారుల దృష్టికి

ఉన్నతాధికారుల జోక్యం ఈ ఘటనపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలి. భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలి. పత్రికా రంగానికి, ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు సముచిత గౌరవంతో పాటు ప్రత్యేక సీటింగ్, కనీస సౌకర్యాలు కల్పించాలి.

ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని స్థానిక పాత్రికేయ వర్గాలు కోరుతున్నాయి.

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram